

@vaartanews @mvnewstv

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

www.mivaartanews.com

TGBIL/25/A0512

శుక్రవారం
20 నవంబర్ 2026

సూర్యపేట, హైదరాబాద్

MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక :136
పేజీలు : 12 వెల : 5/-



PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE



వచ్చే 20 ఏళ్ల పెట్టుబడుల్లో ‘ఇండియా ఫస్ట్’!

- పరిశ్రమలకు ప్రధాని మోదీ కీలక పిలుపు
- వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడులు పెంచండి..
- స్వదేశీ ఉత్పత్తుల నాణ్యతతో ప్రపంచ మార్కెట్లను గెలవండి
- ఉద్యోగుల వేతనాలు పెంచుతున్నారా?
- పన్ను రాయితీల ప్రయోజనాలు కార్మికులకూ అందాలి



భారత ప్రజాస్వామ్యం పవిత్రమైనది

- ఎన్నికలను బహిష్కరిస్తే అంతం: రాహుల్ గాంధీ
- ఓటములు ఎదురైనా పోరాటం ఆపేది లేదు..
- ఎన్నికల వ్యవస్థలో లోపాలపై ప్రజలకు వివరిస్తాం
- మోదీ సర్కారుపై జైరాం రమేశ్ విమర్శలు..

రేషన్ కార్డు లేకపోయినా జీవిత బీమా



- 2029లో రాష్ట్రంలోనే కాదు.. సిద్దిపేటలోనూ కాంగ్రెస్ జెండా ఎగురుతుంది
- సిద్దిపేట అభివృద్ధికి రూ.550 కోట్లు కేటాయించాం
- ప్రజలు కోరిన నాయకుడికే టికెట్.. గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తా
- కేసీఆర్, హరీశ్‌రావు కుటుంబాల ఆస్తులపై సీఎం తీవ్ర విమర్శలు
- సిద్దిపేటలో ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రతి అర్హత గల కుటుంబానికి రూ.5 లక్షల ఉచిత జీవిత బీమా

సిద్దిపేట

2029 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా సిద్దిపేట గడ్డపైనా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతోందని పేర్కొన్నారు. పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. సిద్దిపేట అభివృద్ధి పనుల కోసం తమ ప్రభుత్వం రూ.550 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. సిద్దిపేట గడ్డ కాంగ్రెస్ అడ్డా అని పార్టీ కార్యకర్తలు నిరూపించారని రేవంత్‌రెడ్డి అన్నారు. 2004లో వార్డు సభ్యుడిగా కూడా గెలవని హరీశ్‌రావు.. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సహకారంతో మంత్రి అయ్యారని - మిగతా 12లో



మిగులు జలాలపై హక్కులు రావు

- కొత్త ప్రాజెక్టులకు ముందస్తు అనుమతి తప్పనిసరి
- ఏపీ, తెలంగాణకు కీలక సూచనలు..
- అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని స్పష్టీకరణ
- ట్రిబ్యునల్-2 అవార్డు వచ్చే వరకు చట్టబద్ధ విధానాలు పాటించాలని ఆదేశం
- మిగులు జలాల అంచనాతో నీటిపై హక్కులు రావని తేల్చిచెప్పిన బోర్డు



భారత్-జపాన్ బంధం మరింత బలోపేతం!

- రక్షణ రంగంలో కీలక ఒప్పందాలకు వేగం..
- ‘యూనికార్న్’ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి
- స్టెల్త్ మాస్ట్ సాంకేతికత అభివృద్ధికి సహకారం..
- సముద్ర భద్రత, నౌకాదళ ఆధునికీకరణపై కీలక చర్చలు

రహదారులే ఆర్థికాభివృద్ధికి పునాది

- మంచి రహదారులు దేశాల అభివృద్ధికి కీలకం
- మంచి రోడ్లు లేకుండా ఏ దేశమూ అభివృద్ధి చెందదు: సీఎం రేవంత్‌రెడ్డి
- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- పారిశ్రామిక క్లస్టర్ల అనుసంధానానికి బలమైన రహదారుల నెట్‌వర్క్
- రోడ్డు ప్రమాదాలపై గడ్కరీ ఆందోళన..
- ఎన్‌హెచ్-65ను ఆరు వరుసలుగా విస్తరించాలని కోమటిరెడ్డి విజ్ఞప్తి



హైదరాబాద్

మంచి రహదారులు లేకుండా ఏ దేశమూ అభివృద్ధి చెందలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రహదారులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహిస్తున్న ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సును కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు. ‘కనెక్టింగ్ రోడ్స్ క్రియేటింగ్ టుమారో’ అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు - మిగతా 12లో

సీఎం మాటల్లో వజన్ లేదు..

చేతల్లో విజన్ లేదు

- సిద్దిపేట సభలో విమర్శలకు బీఆర్ఎస్ నేత కౌంటర్
- పెండింగ్ అభివృద్ధి పనులపై సమాధానం చెప్పాలని డిమాండ్
- శ్రీకాంతాచారి తల్లికి కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని గుర్తుచేసిన హరీశ్
- రైతుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శ



హైదరాబాద్

సిద్దిపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. సీఎం మాటల్లో వజన్ లేదని, చేతల్లో విజన్ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఉపయోగపడే అంశాలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఈ మేరకు గురువారం ‘ఎక్స్’ వేదికగా పోస్టు చేశారు. ముఖ్యమంత్రి ప్రసంగంలో ప్రగల్భాలు తప్ప ప్రజల సమస్యల ప్రస్తావన లేదని హరీశ్‌రావు విమర్శించారు. కరవు పరిస్థితులతో - మిగతా 12లో



గ్రూప్ రిజర్వేషన్లపై బెర్తుల పరిమితి తొలగింపు

- రైల్వే కొత్త నిబంధనలు
- బల్క్ టికెట్ల బుకింగ్ నిబంధనలను సవరించిన సౌత్ వెస్ట్రన్ రైల్వే
- గ్రూప్ బుకింగ్స్‌కు గరిష్ఠ బెర్తుల పరిమితిని పూర్తిగా ఎత్తివేత
- స్టేషన్ మేనేజర్లు, చీఫ్ రిజర్వేషన్ సూపర్‌వైజర్లకే అనుమతి ఇచ్చే అధికారం

సైనిక చర్యపై రాజకీయ రగడ



- ఆపరేషన్ సిందూర్‌పై కుంభకోణం ఆరోపణలు.. మంత్రి వ్యాఖ్యలతో దుమారం
- రాఫెల్ ధరలపై వివాదాస్పద వ్యాఖ్యలు
- మంత్రి తీరుపై బీజేపీ తీవ్ర అభ్యంతరం
- సభలో నిరసన.. బయట విమర్శల దాడి



బాలల రక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు

- మానవ అక్రమ రవాణా బాధితుల రక్షణకు హైకోర్టు మార్గదర్శకాలు
- బాధితులు, నిందితులకు వేర్వేరు వసతి కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- పోలీసుల నుంచి విద్యాసంస్థల వరకు 11 విభాగాలకు కీలక ఆదేశాలు
- బాధితులకు వైద్యం, న్యాయసాయం, పునరావాసం కల్పించాలని స్పష్టీకరణ



బర్డ్‌ఫ్లూ కట్టడికి స్వదేశీ వ్యాక్సిన్

- భారత్ శాస్త్రవేత్తల కీలక ముందడుగు!
- హెచ్5ఎన్1 వైరస్‌ను ఎదుర్కొనేందుకు తొలి దేశీయ టీకా అభివృద్ధి
- నవంబర్ 20న దేశానికి అంకితం చేయనున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

సంపాదకీయం

కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్

అమెరికాలో ఉన్నత విద్య , ఆపై మంచి ఉద్యోగం.. ఇది ప్రపంచంలోని చాలా మంది డ్రీమ్. దశాబ్దాలుగా భారతీయులకు కూడా అమెరికా ఫస్ట్ చాయిస్. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి మారుతున్నట్లు కనిపిస్తోంది. వీసా అనిశ్చితులు, క్లిష్టమైన ఉద్యోగ మార్కెట్, మారుతున్న వలస విధానాల కారణంగా అమెరికాలో చదువుకోవాలనే విద్యార్థుల నిర్ణయాలు సంక్లిష్టంగా మారాయి. ఫలితంగా 2025-26 విద్యా సంవత్సరంలో అమెరికా విశ్వవిద్యాలయాల్లో భారతీయ విద్యార్థుల సంఖ్య 6 శాతం తగ్గి 3,39,435కు చేరుకుంది. ఇదే సమయంలో చైనా విద్యార్థుల సంఖ్య 4 శాతం తగ్గి 2,54,458కి పరిమితమైంది.అన్నింటికంటే ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే.. అమెరికా విద్యాసంస్థల్లో కొత్తగా చేరుతున్న విద్యార్థుల సంఖ్య. 2025-26లో అంతర్జాతీయ విద్యార్థుల ప్రవేశాలు 18 శాతం పడిపోయి 2,28,123కు చేరాయి. గతంలో చేరిన మొత్తం విద్యార్థుల సంఖ్యతో పోలిస్తే, ఈ గణాంకాలు విద్యార్థులు ఇప్పటికీ అమెరికాను ఎంచుకుంటున్నారా? లేదా? అనేదానికి స్పష్టమైన నిదర్శనంగా నిలుస్తాయి.'ఫాల్ 2026 స్నాప్‌షాట్' నివేదిక ప్రకారం.. ఈ తగ్గుదల మరింత కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. సర్వేలో పాల్గొన్న విద్యాసంస్థల వివరాల ప్రకారం.. గ్రాడ్యుయేట్ విద్యార్థుల సంఖ్య 15 శాతం, అండర్ గ్రాడ్యుయేట్ల సంఖ్య 3 శాతం, ఓపీటీ విద్యార్థుల సంఖ్య 6 శాతం తగ్గింది. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే కొత్త అంతర్జాతీయ విద్యార్థుల ప్రవేశాలు 15 శాతం తగ్గాయి.ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ నవంబర్ 16న విడుదల చేసిన 'ఓపెన్ డోర్స్ 2026' నివేదిక ప్రకారం.. 2025-26లో అమెరికా ఉన్నత విద్యాసంస్థల్లో మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 3 శాతం తగ్గి 11,46,163కు చేరుకుంది. 800కు పైగా విద్యాసంస్థలపై నిర్వహించిన ప్రత్యేక 'ఫాల్ 2026 స్నాప్‌షాట్' సర్వేలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 9 శాతం తగ్గగా, కొత్త ప్రవేశాలు 15 శాతం పడిపోయినట్లు నమోదైంది.భారత్ విషయానికొస్తే ఈ మార్పు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం ఏడాది క్రితం అంటే 2024-25లో అంతకుముందు ఏడాది కంటే 10 శాతం వృద్ధితో భారత్ నుంచి రికార్డు స్థాయిలో 3,63,019 మంది విద్యార్థులు అమెరికాకు వెళ్లారు. వరుసగా మూడో ఏడాది కూడా చైనాను వెనక్కి నెట్టి అమెరికాకు అత్యధిక మంది విద్యార్థులను పంపే దేశంగా భారత్ అగ్రస్థానంలోనే కొనసాగుతున్నప్పటికీ, ఆ వేగం మాత్రం మందగించింది. అమెరికాలోని మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల్లో దాదాపు 52 శాతం మంది భారత్, చైనాకు చెందినవారే.భారతీయ విద్యార్థులు అత్యధికంగా ఇష్టపడే ఇంజనీరింగ్, టెక్నాలజీ, మేనేజ్‌మెంట్ కోర్సులు ఉండే 'గ్రాడ్యుయేట్' (మాస్టర్స్) స్థాయిలోనే ఈ తగ్గుదల ఎక్కువగా ఉంది. భారతీయ గ్రాడ్యుయేట్ విద్యార్థుల సంఖ్య ఏకంగా 34 శాతం పడిపోయి 1,16,609కు చేరగా, అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలు కేవలం 1 శాతం తగ్గి 39,711 వద్ద నిలిచాయి.ఈ వ్యత్యాసం చాలా విషయాలను స్పష్టం చేస్తోంది. చాలా భారతీయ కుటుంబాలకు అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ అంటే కేవలం చదువుకు సంబంధించిన పెట్టుబడి మాత్రమే కాదు.. అది వృత్తిపరమైన అనుభవం, మెరుగైన సంపాదన, దీర్ఘకాలిక విదేశీ కెరీర్‌కు ఒక మార్గం. అమెరికాలో చదువు ఖర్చు భారీగా పెరుగుతున్న తరుణంలో, చదువు పూర్తయ్యాక ఉద్యోగం దొరుకుతుందన్న నమ్మకం సన్నగిల్లడం విద్యార్థులను ఆలోచనలో పడేస్తోంది.ఇప్పటికే అమెరికాలో చదువు పూర్తి చేసి ఉద్యోగం చేస్తున్నవారు లేకపోయి ఉంటే, భారతీయ విద్యార్థుల సంఖ్యలో ఈ తగ్గుదల మరింత తీవ్రంగా ఉండేదని నిపుణులు చెబుతున్నారు. చదువు తర్వాత తాత్కాలికంగా పనిచేసేందుకు వీలుకల్పించే ఓపీటీ కింద ఉన్న భారతీయుల సంఖ్య 27 శాతం పెరిగి 1,82,201కు చేరుకుంది. నివేదికలోని మొత్తం భారతీయ విద్యార్థుల్లో వీరే సగానికి పైగా ఉన్నారు.మరోవైపు, చైనా విద్యార్థుల సంఖ్యలో తగ్గుదల కొంత తక్కువగానే ఉంది. చైనా గ్రాడ్యుయేట్ విద్యార్థులు 5 శాతం తగ్గి 1,14,043కు, అండర్ గ్రాడ్యుయేట్లు 5 శాతం తగ్గి 74,594కు, ఓపీటీలో ఉన్నవారు 1 శాతం తగ్గి 61,545కు పరిమితమయ్యారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల విద్యార్థులను కలిపి చూస్తే, మాస్టర్స్ విద్యార్థులు 22 శాతం తగ్గడంతో మొత్తం గ్రాడ్యుయేట్ ప్రవేశాలు 13 శాతం పడిపోయి 4,23,078కు చేరాయి. అయితే డాక్టోరల్ (పీహెచ్‌డీ) విద్యార్థుల సంఖ్య 3 శాతం పెరగగా, అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాల్లో పెద్దగా మార్పు లేకుండా 3,56,165 వద్ద స్థిరంగా ఉన్నాయి.ఓపీటీ గణాంకాలు ప్రత్యేకంగా గమనించాల్సినవి. ఎందుకంటే గత కొన్నేళ్లుగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అంతర్జాతీయ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉండటంతో 2025-26లో ఓపీటీలో ఉన్నవారి సంఖ్య 14 శాతం పెరిగి 3,35,785కు చేరుకుంది. అయితే, ఈ విభాగం కూడా ఇప్పుడు తగ్గుముఖం పట్టడం ప్రారంభమైందని తాజా సర్వే సూచిస్తోంది.అమెరికా విశ్వవిద్యాలయాలకు ఈ పరిణామాలు కేవలం అడ్మిషన్లకే పరిమితం కావు. అంతర్జాతీయ విద్యార్థులు వాటికి గణనీయంగా ఆదాయం, పరిశోధన ప్రతిభ, నైపుణ్యం కలిగిన గ్రాడ్యుయేట్లను అందించే ప్రధాన వనరులు. అమెరికా వాణిజ్య శాఖ ప్రకారం.. 2025లో అంతర్జాతీయ విద్యార్థులు అమెరికా ఆర్థిక వ్యవస్థకు దాదాపు 56 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సమకూర్చారు.అందుకే అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించాలనే ఆసక్తి అమెరికా విశ్వవిద్యాలయాల్లో ఇంకా బలంగానే ఉంది. 'ఫాల్ స్నాప్‌షాట్' సర్వేలో 75 శాతం విద్యాసంస్థలు క్యాంపస్‌లో అంతర్జాతీయ దృక్పథం అవసరమని పేర్కొనగా, 60 శాతం సంస్థలు విదేశీ విద్యార్థుల ఆర్థిక సహకారాన్ని అంగీకరించాయి. ఏకంగా 91 శాతం విద్యాసంస్థలు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ విభాగాల్లో అంతర్జాతీయ విద్యార్థులను చేర్చుకోవడానికి తాము ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపాయి. 75 శాతం సంస్థలు కంప్యూటర్ సైన్స్‌ను, చెరో 59 శాతం సంస్థలు ఇంజనీరింగ్, బయోలాజికల్ సైన్సెస్‌ను తమ ప్రధాన రిక్రూట్‌మెంట్ విభాగాలుగా గుర్తించాయి. 2025-26లో మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల్లో 57 శాతం మంది స్టెమ్ (ూఇఓ) కోర్సుల్లోనే ఉన్నారు. ఇందులో మ్యాథమెటిక్స్, కంప్యూటర్ సైన్స్‌లో 2,86,168 మంది, ఇంజనీరింగ్‌లో 2,14,193 మంది విద్యార్థులు చదువుతున్నారు.

దావూద్ ఇబ్రహీం భవనం కూల్చివేత



హజ్ యాత్రికులకు తాత్కాలిక విడిది కేంద్రంగా 1939లో దక్షిణ ముంబయి పక్కోడియా స్ట్రీట్‌లోని 'హాజీ ఇస్మాయిల్ హాజీ హబీబ్ ముసాఫిర్‌ఖానా'ను నిర్మించారు. కానీ గడిచిన ఐదు దశాబ్దాల్లో అది పరారీలో ఉన్న అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా మారింది. ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన ఈ భవనాన్ని.. రోడ్డు విస్తరణ కోసం కూల్చివేయడానికి ముంబయి నగరపాలక సంస్థ సిద్ధమవుతుంది. మొదటి అంతస్తులోని 10 గదులు, గ్రౌండ్ ఫ్లోర్‌లోని వివాదాస్పద 'ప్రార్థనా మందిరాన్ని' కూల్చివేయడానికి సన్నాహాలు జరుగుతున్నప్పటికీ, ఈ కట్టడం ఇప్పటికీ అండర్‌వరల్డ్ చరిత్రకు ఒక ఆనవాలుగా నిలిచింది.మరోవైపు, దీనికి అసలు యజమాని ఎవరనే దానిపై న్యాయపోరాటం కూడా నడుస్తోంది. ఈ పబ్లిక్ ఛారిటీ గెస్ట్‌హౌస్‌లోకి ఒక పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కొడుకు అద్దెదారుగా ప్రవేశించి, ఆపై దానిని శాశ్వతంగా ఆక్రమించుకున్నాడు. అలా దావూద్ ఇబ్రహీం నేర సామ్రాజ్యమైన 'డి-కంపెనీ'కి ఇది ప్రధాన కార్యాలయంగా మారిపోయింది.దావూద్ ఇబ్రహీం కస్కర్ మొదట్లో తన తల్లిదండ్రులు హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం కస్కర్, అమీనా బీ, తన తోబుట్టువులతో కలిసి ముసాఫిర్‌ఖానా రెండో అంతస్తులో నివసించేవాడు. 1970వ దశకం చివరలో, 1980లలో ముంబయి అండర్‌వరల్డ్‌లో దావూద్ ఇబ్రహీం ప్రాబల్యం పెరగడంతో, అద్దె ఒప్పందం కాస్తా కనుమరుగైంది. అతను ఆ భవనాన్ని కబ్జా చేసి రెండో అంతస్తు మొత్తాన్ని తన ఆధీనంలోకి తీసుకున్నాడు. హాజీ ఇస్మాయిల్ హాజీ హబీబ్ ముసాఫిర్‌ఖానా ట్రస్టుకు చెందిన ఈ యాత్రికుల విడిది అతడి నివాసంగా, కార్యాలయంగా, అప్రకటిత ప్రధాన కార్యాలయంగా మారిపోయింది.ఈ స్థలంపై దావూద్‌కు ఎలాంటి హక్కు ఉన్నట్లు ఏ పత్రాలూ లభించలేదు. దావూద్ ఇబ్రహీంకు గానీ, కస్కర్ కుటుంబంలోని ఏ ఒక్కరికి గానీ ఈ ఆస్తిపై కనీస రిజిస్ట్రేషన్ గానీ, యాజమాన్య హక్కుల ఆధారాలు గానీ లేవని ప్రభుత్వ సంస్థల రికార్డులు, న్యాయపత్రాలుస్పష్టం చేస్తున్నాయిగ్రౌండ్ ఫ్లోర్‌లోని 32 వాణిజ్య దుకాణాలు, పై అంతస్తులలోని 19 నివాస గదులు సాధారణ అద్దెదారులు, దుకాణదారుల ఆధీనంలో ఉండగానే, కేవలం ఆక్రమణ బలంతోనే ఈ ముఠా పక్కోడియా స్ట్రీట్ నుంచి చక్రం తిప్పింది. స్మగ్లింగ్ వస్తువులను దాచడానికి కూడా ఈభవనాన్ని ఉపయోగించేవారు1986లో దావూద్ ఇబ్రహీం భారత్ విడిచి పారిపోయిన తర్వాత కూడా అతడి అనుచరులు ఈ భవనంలో చురుకుగా ఉండేవారు. ఆ తర్వాత 1993 ముంబయి వరుస బాంబు పేలుళ్ల కుట్ర జరిగిన ప్రధాన కేంద్రాల్లో ఇది కూడా ఒకటిగా నిలిచింది. 1993 పేలుళ్ల తర్వాత, కస్కర్ కుటుంబం చెర నుంచి ఈ భవనాన్ని విడిపించడానికి మహారాష్ట్ర ప్రభుత్వం సుదీర్ఘ ప్రయత్నాలు మొదలుపెట్టింది. దావూద్ తల్లి అమీనా బీ, ఇతర కుటుంబ సభ్యులు అక్కడే నివసిస్తూ వచ్చారు. ఆ తర్వాతి కాలంలో దావూద్ సోదరుడు ఇక్బాల్ కస్కర్ దీనిని వినియోగించుకున్నట్లు వార్తలు వచ్చాయి. చివరకు టెర్రరిస్ట్ అండ్ డిస్రప్టివ్ యాక్టివిటీస్ (ప్రివెన్షన్) యాక్ట్ నిబంధనల కింద దావూద్ ఆధీనంలోని రెండో అంతస్తును కోర్టు జప్తు చేసింది.1998, 2018 మధ్య కాలంలో స్మగ్లర్స్ అండ్ ఫారిన్ ఎక్స్చేంజ్ మానిప్యులేటర్స్ యాక్ట్ కింద ఈ కుటుంబ ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలు చేపట్టింది. ఈ ఉత్తర్వులపై అమీనా బీ, దావూద్ సోదరి హసీనా పార్కర్ ఢిల్లీ హైకోర్టు నుంచి సుంప్రీకోర్టు వరకు న్యాయపోరాటం చేశారు. చివరకు ఏప్రిల్ 2018లో సుప్రీంకోర్టు వారి పిటిషన్‌ను కొట్టివేస్తూ, ముంబయిలోని వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అసలు తమకు సంబంధం లేని గదుల కోసం కస్కర్ కుటుంబంతో ప్రభుత్వం పోరాడుతుండగానే, మరోవైపు ఈ భవనానికి అసలైన యజమాని అయిన 'హాజీ ఇస్మాయిల్ హాజీ హబీబ్ ముసాఫిర్‌ఖానా ట్రస్ట్' శిథిలావస్థలో ఉన్న ఈ కట్టడాన్ని రూ. 1.10 కోట్లకు 'సైఫీ బుర్హానీ అప్‌లిఫ్ట్‌మెంట్ ట్రస్ట్' కు విక్రయించేందుకు నవంబర్ 2015లో ఛారిటీ కమిషనర్ నుంచి అనుమతి పొందినట్లు బాంబే హైకోర్టు పత్రాలు చెబుతున్నాయి.ఈ విక్రయంతో భవన చరిత్రలో ఒక అధ్యాయం ముగిసినప్పటికీ, ఇదిదృష్టిని ఆకర్షించింది. నగరపాలక సంస్థ ఈ కట్టడాన్ని అత్యంత శిథిలావస్థలో ఉన్న, ప్రమాదకరమైన భవనంగా వర్గీకరించింది. దీనిని కూల్చివేయడానికి హైకోర్టు ఆగస్టు2020లో అనుమతి మంజూరు చేసింది.ఆ తర్వాతి కొన్నేళ్లలో,అధికారులు పై అంతస్తులను ఖాళీ చేయించి, దావూద్ ఇబ్రహీం ఒకప్పుడు నివసించి, కార్యకలాపాలు సాగించిన మొదటి, రెండో అంతస్తులలోని ప్రధాన నివాస భాగాలను కూల్చివేశారు.మిగిలిన 10 మొదటి అంతస్తు గదులతో పాటు గ్రౌండ్ ఫ్లోర్ స్థలాన్ని కూడా త్వరలోనే కూల్చివేయనున్నట్లు నవంబర్ 16న ఃఓఅ నోటీసు జారీ చేసే వరకు గ్రౌండ్ ఫ్లోర్ అలాగే ఉంది. రోడ్డు విస్తరణ కోసం, ప్రమాదకర కట్టడాన్ని తొలగించడానికి ఈ కూల్చివేత అవసరమైందిఅయితే, స్థానికులు దీనిపై నిరసన వ్యక్తం చేస్తూ, పేర్కొన్నట్లు గ్రౌండ్ ఫ్లోర్ కేవలం 'ప్రార్థనా మందిరం'మాత్రమే కాదని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ తన నోటీసులో ఆ స్థలాన్ని 'ప్రార్థనా మందిరం'గా పేర్కొంటూ, ప్రార్థనలు చేసుకునేవారు ప్రత్యామ్నాయ స్థలానికి వెళ్లాలని ఆదేశించిందిఅది ఒక మసీదు అని, వక్ఫ్ బోర్డుకు దానం చేసిన దాత ఆస్తి అని, అసలు మొదటి నుంచి దీనిని కి చట్టబద్ధంగా విక్రయించే హక్కు లేదని స్థానికులు, దుకాణదారులు, మహారాష్ట్ర వక్ఫ్ బోర్డు వాదిస్తున్నాయి. ఈ భవనం వక్ఫ్ ఆస్తి కాదని గతంలో వక్ఫ్ ట్రిబ్యునల్ ప్రకటించినప్పటికీ, ఈ విక్రయంపై అభ్యంతరాలు సుప్రీంకోర్టు వరకు వెళ్లాయి.పునరాభివృద్ధి చేసిన క్లస్టర్‌లో తమకు శాశ్వత స్థలం పొందే హక్కు ఉందని పేర్కొంటూ అద్దెదారులు, గ్రౌండ్ ఫ్లోర్ నిర్వాహకులు తమ నిరంతర స్వాధీనతను సాక్ష్యంగా చూపుతున్నారు. ఇక, స్థానికులకు మద్దతుగా నిలిచిన ఎంఐఎం నేత వారిస్ పఠాన్ ఈ కూల్చివేత చర్యను చట్టవిరుద్ధమని అభివర్ణించారు. "సుప్రీంకోర్టు, వక్ఫ్ ట్రిబ్యునల్ స్టే ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఈ నోటీసు జారీ చేయడం చట్టవిరుద్ధం. ఇది 140 ఏళ్ల నాటి మసీదు. అది మసీదు అని గుర్తించినంత మాత్రాన బుల్డోజర్ తీసుకొచ్చి కూల్చేయలేరు. మా న్యాయపరమైన వాదనలు వినిపించడానికి మేము కేవలం 15 రోజుల గడువు మాత్రమే కోరుతున్నాం.. ఇలా ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకునేలా చూస్తాం" అని పఠాన్ అన్నారు.ప్రార్థనా స్థలాన్ని కూల్చివేయడానికి , ట్రస్ట్ కుట్ర పన్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే అమీన్ పటేల్ ఆరోపించారు. ట్రస్ట్ చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను స్థానికులు వ్యతిరేకించడం లేదని, అయితే వక్ఫ్ ట్రిబ్యునల్ ముందు వివాదం పెండింగ్‌లో ఉన్నందున, ఇరుపక్షాల వాదనలు వినకుండా ఏకపక్ష చర్యలు తీసుకోవడం పూర్తిగా తప్పని పటేల్ తెలిపారు.

తన కథ వెనక సోనియా రాజకీయ వ్యథ!

సోనియా గాంధీ తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్'లో రాసింది పూర్తిగా రాజీవ్ గాంధీతో తన ప్రేమకథ అనుకుంటే పొరపాటే అవుతుంది. ఆమె రాసింది తన అత్తమ్మ, భర్త హత్యలకు గురైన విషాద గాథల గురించి అనుకుంటే తప్పుదోవ పట్టినట్లవుతుంది. ఆమె రాసింది 58 ఏళ్ల క్రితం ఇటలీ నుంచి పరాయిదేశంలో అడుగుపెట్టి, భారతదేశ ప్రజానీకంతో తానెలా మమేకమయిందీ చెప్పేందుకే సోనియా తన ఆత్మకథ వెలువరించారని అనుకుంటే అది కూడా పూర్తిగా సరైనది కాదు. 'బిలాంగింగ్'ను నిశితంగా చదివితే ఈ దేశ రాజకీయ జీవితంలోకి సంఘ్ పరివార్, బీజేపీ చొచ్చుకుపోవడం దేశానికి ఏ విధంగా తీరని నష్టం చేస్తుందో చెప్పడానికే ఆమె ప్రధానంగా తన ఆత్మకథను ఉద్దేశించినట్టు కనిపిస్తోంది. వందేళ్లకు పైగా చరిత్ర గల సంఘ్ పరివార్ మూలాలు, ఆలోచనా విధానం, ఆయా సందర్భాల్లో ఈ దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన తీరును వివరిస్తూ ఆరెస్సెస్--బీజేపీలపై ఆమె ఒక సైద్ధాంతిక సమర శంఖారావం చేశారు. తన ఆత్మకథలో 147 సార్లు ఆరెస్సెస్, జనసంఘ్, బీజేపీల గురించి ప్రస్తావించిన సోనియా వాటి మూలాలపై దాడి చేసేందుకే ప్రయత్నించారు. తాను ఇండియా రాక పూర్వం ఆరెసట?స్ చరిత్రనూ ఆమె వివరించారు. 1925లో ఏర్పడిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్... రాజ్యాంగం ప్రవచించిన లౌకికవాదం, సమానత్వం, బహుళత్వ సిద్ధాంతాలను పక్కనపెట్టి ముస్లింలు, క్రైస్తవులు వంటి మైనారిటీ మతస్థులను ద్వితీయశ్రేణి పౌరులుగా మార్చే హిందూ రాష్ట్ర స్థాపనే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని విశ్లేషించారు. ఈ ఆధిపత్య భావజాలమే తర్వాతి కాలంలో భారతీయ జనతా పార్టీ రాజకీయ అజెండాగా మారిందని వివరించారు. స్వాతంత్ర్య సమరంలో సంఘ్ పాత్ర ఏమీ లేదని, కాంగ్రెస్ స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిష్ పాలకుల దాడులు, కారాగార శిక్షలను అనుభవిస్తున్న సమయంలో, వినాయక్ దామోదర్ సావర్కర్ వంటి ఆరెస్సెస్ సీనియర్ సిద్ధాంతకర్తలు తమకు క్షమాభిక్ష ప్రసాదించాలని వేడుకుంటూ బ్రిటిష్ వలసపాలకులతో కుమ్మక్కయ్యారని సోనియా రాశారు. సంఘ్ ప్రధాన సిద్ధాంతకర్తలు హిట్లర్‌ను, మైనారిటీల పట్ల ఆయన అనుసరించిన విధానాలను ప్రశంసించారని సోనియా తెలిపారు. తమ ప్రణాళికకు కాంగ్రెస్, దాని విలువలే ప్రధాన అడ్డంకిగా ఆరెస్సెస్ ఎప్పుడూ భావించిందని ఆమె పేర్కొన్నారు. దేశ పాలనాధికారాలు సంఘ్ పరివార్ చేతుల్లోకి వెళితే సంఘ్ విభజన వాద, తిరోగమన, నిరంకుశ సిద్ధాంతాలు దేశ ఐక్యతకు ముప్పు చేస్తాయని కాంగ్రెస్ ఎప్పుడూ గట్టిగా నమ్ముతూ వచ్చిందని సోనియా తెలిపారు. ఇందిర పాలనకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలను సంఘటితం చేసిన జయప్రకాశ్ నారాయణ్‌ను ఆరెస్సెస్ ఒక ప్రధాన పావుగా వాడుకున్నదని, ఆయన వారి ఎత్తుగడలకు ఉపయోగపడుతున్నారని ఇందిరాగాంధీ తీవ్రంగా ఆందోళన చెందినట్లు సోనియా తన ఆత్మకథలో వెల్లడించారు. మితవాద, మతతత్వ శక్తులతో చేతులు కలపడం కాంగ్రెస్ సిద్ధాంతాలకు ద్రోహం చేయడమేనని ఇందిర విశ్వసించారని సోనియా అన్నారు. జర్మనీలోని నాజీల 'బ్రౌన్ షర్ట్స్' ఉద్యమంతో ఆరెస్సెస్ పెరుగుదలను ఇందిర పోల్చినట్లు తెలిపారు. 'నేను రాజీనామా చేస్తే కాంగ్రెస్ ముక్కలైపోతుంది, ఆరెస్సెస్ తన లక్ష్యాన్ని సాధించుకుంటుంది. ఆ సంస్థ చరిత్ర నాకు తెలుసు. వారు ఏదైనా చేయగలరు. దేశాన్ని విధ్వంసం చేస్తారు' అని రాజీవ్‌కు ఇందిరాగాంధీ చెప్పినట్లు సోనియా తన ఆత్మకథలో తెలిపారు. ఎమర్జెన్సీ తర్వాత జనతా ప్రభుత్వంలో జనసంఘ్ కీలక పాత్ర పోషించిందని, అయితే ఆరెస్సెస్ సభ్యత్వాలకు రాజీనామా చేయాలని లౌకికవాదులు డిమాండ్ చేయడంతో వాజపేయి, అద్వాణీ తమ మంత్రిపదవులకు రాజీనామా చేసిన వైనాన్ని కూడా సోనియా వివరించారు. 1984 లో ఢిల్లీలో సిక్కుల ఊచకోతలో ఆరెస్సెస్ కూడా పాల్గొన్నదని ఆమె వెల్లడించారు. మత కల్లోలాలను, హింసాకాండను నివారించేందుకు కాంగ్రెస్ రెండుసార్లు బిల్లులను తీసుకువచ్చినప్పటికీ బీజేపీ, ఆరెస్సెస్ వ్యతిరేకించాయని విమర్శించారు. మహాత్మాగాంధీ కలలు కన్న రామరాజ్యాన్ని రాజీవ్ గాంధీ స్థాపించాలనుకుంటే ఆరెస్సెస్ విషపూరిత ప్రచారంతో దాన్ని అడ్డుకున్నదని చెప్పారు. అడ్వాణీ రథయాత్ర, బాబ్రీమసీదు కట్టడం కూల్చివేత, గుజరాత్‌లో మారణకాండ గురించి ఆమె వివరంగా ప్రస్తావించి సంఘ్ పరివార్, బీజేపీలను దుయ్యబట్టారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమం వెనుక కూడా సంఘ్ పరివార్ హస్తం ఉన్నదని అన్నారు. బీజేపీ, ఆరెస్సెస్ వంటి మతోన్మాద శక్తులను ఎదుర్కొనేందుకే తాను కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టానని ఆమె తేల్చి చెప్పారు. సోనియా అక్షరాల్లోని తీవ్రతను చూసి ఆమె పుస్తకాన్ని ప్రచురించేందుకు పెంగ్విన్ ప్రచురణ సంస్థ వెనుకాడినట్లు స్పష్టమవుతోంది. ఇంకా సంఘ్, బీజేపీలపై సోనియా చేసిన విమర్శలు అన్నీ ఇన్నీ కావు. దశాబ్దాలుగా ఆరెస్సెస్ సాగిస్తున్న విషపూరిత ప్రచారం సోషల్ మీడియా రాకతో మరింత వేగవంతమైందని, ఏఐ, డీప్‌ఫేక్‌ల ద్వారా తప్పుడు సమాచారం వ్యాప్తి చెందుతోందని, దేశ సామాజిక సమగ్రత తీవ్ర ప్రమాదంలో పడిందని సోనియా భావిస్తున్నారు. మైనారిటీలపై ద్వేషాన్ని పెంచి, సమాజంలోని పేదలు, అణగారిన వర్గాల ప్రయోజనాలను పణంగా పెట్టి సంపన్నుల ప్రయోజనాలను కాపాడే విధానాలను అవలంబిస్తున్నారని సోనియా విమర్శించారు. పాఠ్యపుస్తకాలను మార్చడం నుంచి విశ్వవిద్యాలయాల ఉపకులపతుల నియామకాల వరకు, ఆరెస్సెస్ దాదాపు అన్ని ఉన్నత విద్యాసంస్థలను తన సైద్ధాంతిక నియంత్రణలోకి తీసుకున్నదని, దీనివల్ల విద్యా వ్యవస్థకు తీరని నష్టం జరుగుతోందని సోనియా చెప్పారు. చివరకు తాను, మోదీ పూర్తిగా భిన్నమైన సైద్ధాంతిక ప్రపంచాల నుంచి ఎలా వచ్చామో కూడా సోనియా తెలిపారు. 'ఈ దేశం గురించి మోదీకి ఉన్న భావనకు, నాకు ఉన్న భావనకు మధ్య చాలా తేడా ఉన్నది. భారతదేశం గురించి నేను నేర్చుకున్నదంతా మా కుటుంబ సభ్యుల నుంచి, వారు చేసిన త్యాగాల నుంచి, అనేక జాతులు, సంస్కృతులు, భాషలు, విశ్వాసాలను గౌరవిస్తూ అందరికీ స్వేచ్ఛ, సమానత్వం అనే సూత్రాలపై నిలిచిన దేశం పట్ల వారికి ఉన్న విశ్వాసం నుంచి వచ్చింది. నరేంద్ర మోదీకి సంబంధించిన భారతదేశ భావన ఆరెస్సెస్ సిద్ధాంతకర్తల ఆలోచనల నుంచి, మతం, సంస్కృతి అన్నింటికంటే ఉన్నతమైనవని భావించే మౌలికవాదం నుంచి రూపుదిద్దుకున్నది' అంటూ 'ఆయన తాను ఆశిస్తున్న భారతదేశం కోసం పోరాడుతున్నారు, నేను అధిపత్యానికి వ్యతిరేకమైన, సమ్మిళితత్వం, లౌకికవాదం, సామాజిక న్యాయానికి కట్టుబడిన భారతదేశం కోసం పోరాడుతున్నాను' అని సోనియా చెప్పారు. హిందూమతంలోని సమ్మిళితత్వం అనే ప్రధాన ఆదర్శం 'ఏకం సత్ విప్రా బహుధా వదంతి' అనే వేదమంత్రంలో సంక్షిప్తంగా వ్యక్తమవుతుందని ఆమె సంఘ్ పరివార్‌కే పాఠం బోధించారు. ొన్ని దశాబ్దాల క్రితం ఇండియాలో అడుగుపెట్టిన ఒక విదేశీ మహిళ ఆరెసట?స్, బీజేపీలపై ప్రయోగించిన ఆయుధమే సోనియా ఆత్మకథ. స్పష్టంగా ఇది కాంగ్రెస్ పార్టీ దృక్పథం. ఇప్పటికే 2 లక్షలకు పైగా కాపీలు అమ్ముడుపోయిన ఈ పుస్తకం ఇతర భారతీయ భాషల్లో కూడా వచ్చే అవకాశాలున్నాయి. అయితే సోనియా రాసినట్లు కాంగ్రెస్ పార్టీని ఆరెస్సెస్ పూర్తిగా ద్వేషించిందా అన్నది చర్చనీయాంశం. నిజానికి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీలో ఆరెస్సెస్‌ను నిషేధించినప్పటికీ బాలాసాహెబ్ దేవరస్ వంటి సంఘ్ అగ్రనేతలు జాతీయవాద కారణాలతో ఇందిరాగాంధీని ప్రశంసించారనడానికి దాఖలాలు లేకపోలేదు. 1980ల్లో ఇందిర హిందూ కేంద్రీకృత వైఖరిని అధికంగా అవలంబించారని, సంఘ్ ప్రముఖులతో ప్రైవేట్‌గా చర్చలు జరిపారని, ఎన్నికల్లో ప్రయోజనం పొందారని కాంగ్రెస్ రాజకీయాలను కొన్ని దశాబ్దాలుగా అధ్యయనం చేస్తోన్న ప్రముఖ జర్నలిస్టు నీరజా చౌదరి 'హౌ ప్రైమ్ మినిస్టర్స్ డిసైడ్' అన్న తన పుస్తకంలో పేర్కొన్నారు. వాజపేయిని కూడా విస్మరించి ఇందిరకు ప్రాధాన్యమిచ్చారని ఆమె తెలిపారు. ఇందిర తర్వాత ప్రధాని అయిన రాజీవ్ గాంధీ కూడా దేవరస్‌తో రహస్య చర్చలు జరిపారని ఆమె వెల్లడించారు. కొద్ది రోజుల క్రితం మాలినీ భట్టాచార్జీ అనే సీనియర్ రచయిత్రి రాసిన 'స్వయం సేవక్' అనే ఆసక్తికరమైన పుస్తకం విడుదలయ్యింది. ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భాగవత్ ఆ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆరెస్సెస్ కోసం తమ జీవితాలను త్యాగం చేసిన పది మంది స్వయం సేవకుల జీవిత చరిత్రలను ఆమె ఆ పుస్తకంలో పొందుపరిచారు.

వెంకటరెడ్డి నగర్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికకు సన్నాహాలు

- ఏకాభిప్రాయంతో నవంబర్ 21న కొత్త కార్యవర్గం ఎన్నిక
- ఎలక్షన్ కన్వీనర్‌గా పెద్దింటి బుచ్చిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

వెంకటరెడ్డి నగర్, నవంబర్ 19 (మన మీ వార్త):

వెంకటరెడ్డి నగర్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికకు సంబంధించి కోర్ కమిటీ సమావేశం గురువారం ఉదయం 10:30 గంటలకు వెంకటరెడ్డి నగర్ శ్రీ సాయిబాబా దేవాలయంలో నిర్వహించారు. సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు తీసుకోవాల్సిన నిర్ణయాలు, ఎన్నికల ప్రక్రియ, పదవుల కేటాయింపుపై సభ్యులు చర్చించారు. కోర్ కమిటీ సభ్యుల ఏకాభిప్రాయం మేరకు ఈ నెల 21వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు శ్రీ సాయినాథ దేవాలయంలో నూతన కార్యవర్గాన్ని ఏకాభిప్రాయంతో ఎన్నుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు, సీనియర్ నాయకులు, మాజీ కార్యవర్గ సభ్యులు సమావేశానికి హాజరై నూతన కార్యవర్గం ఎంపిక సజావుగా జరిగేందుకు సహకరించాలని కోర్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.అసోసియేషన్‌లో ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, ట్రెజరర్, వైస్ ప్రెసిడెంట్లు, జాయింట్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీల పదవులకు ఆసక్తి ఉన్నవారు, కాలనీలో సొంత ఇల్లు కలిగి ఉండటం తప్పనిసరి





అర్హతగా పేర్కొంటూ, ఎలక్షన్ కన్వీనర్ పెద్దింటి బుచ్చిరెడ్డిని కలిసి తమ అభ్యర్థిత్వ వినతిపత్రాలను అందజేయాలని కోరారు.నూతన కార్యవర్గంలో పదవుల వివరాలు: ప్రెసిడెంట్ --జనరల్ సెక్రటరీ -- 1,ట్రెజరర్ -- 1,వైస్ ప్రెసిడెంట్లు -- 6,జాయింట్ సెక్రటరీలు -- 6,ఆర్గనైజింగ్ సెక్రటరీలు -- 6,మొత్తం 21 పదవులకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నారు. ఇందులో మహిళలకు మూడు పదవులను రిజర్వ్ చేశారు. ఒక వైస్ ప్రెసిడెంట్, ఒక జాయింట్ సెక్రటరీ, ఒక ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవిని మహిళలకు కేటాయించారు.నూతన కార్యవర్గ ఎన్నిక ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు పెద్దింటి బుచ్చిరెడ్డిని ఎలక్షన్ కన్వీనర్‌గా కోర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మిగిలిన కోర్ కమిటీ సభ్యులు కో-కన్వీనర్లుగా వ్యవహరిస్తారు. కోర్ కమిటీ సభ్యులు నూతన కార్యవర్గంలో ఎలాంటి పదవులు చేపట్టరాదని నిర్ణయించారు. ఎన్నిక ఏకగ్రీవంగా, ప్రశాంతంగా జరిగేందుకు కాలనీ ప్రజలందరూ సహకరించాలని కోరారు.సమావేశంలో బిళ్ళకంటి యాదయ్య, పెద్దింటి బుచ్చిరెడ్డి, వేములకొండ సోమశేఖర్ గౌడ్, హెచ్. లక్ష్మయ్య, డాక్టర్ బి.వి. చారి, గోద శంకరయ్య, పూజారి సోమయ్య, బాణాల నారాయణ, జి. యాదమ్మ తదితర కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఎన్నికల ప్రక్రియపై సందేహాలు, సలహాలు, సూచనలు ఉన్నవారు ఎలక్షన్ కన్వీనర్ పి. బుచ్చిరెడ్డి (ఫోన్: 9246567910)ను సంప్రదించాలని కోరారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు
- పున్నం రవి ఆధ్వర్యంలో నిర్వహణ
- రేగొండ:భారత మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను

నవంబర్ 20,11,2026 హనంకొండ జిల్లా పరకాల ప్రతినిధి మన మీ వార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పున్నం రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ హాజరయ్యారు.



ఈ సందర్భంగా రేగొండ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఆ తర్వాత ఇందిరాగాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు
అనంతరం నాయకులు కార్యకర్తల సమక్షంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కేక్ కట్ చేసి ఇందిరా గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు, తదనంతరం జి ఎస్ ఆర్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ అందించిన సేవలను, దేశ అభివృద్ధికి ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు. దేశ చరిత్రలో ఆమె పోషించిన పాత్రను గుర్తుచేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, కోడవటాంచ ఆలయ కమిటీ చైర్మన్ ఎన్ ఎస్ ఆర్ , జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మండల మరియు జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మరియు ప్రస్తుత ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు -
- దేశానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం

మియాపూర్ నవంబర్ 19 మన మీ వార్త ప్రతినిధి హేమాప్రియ

మియాపూర్: భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న పురస్కార గ్రహీత, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.

మాదాపూర్ డివిజన్ పరిధిలోని శిల్పారామం ఎదురుగా ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి మియాపూర్ కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ప్రజాసంక్షేమం కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆమె ధైర్యసాహసాలు, దృఢమైన నాయకత్వం, దేశం పట్ల అంకితభావం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

1971లో బంగ్లాదేశ్ విమోచన సమయంలో ఆమె చూపిన నాయకత్వ పటిమ, బ్యాంకుల జాతీయీకరణ, వ్యవసాయ రంగ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను నాయకులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ప్రపంచ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఇందిరా గాంధీ మహిళలకు, యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.





తెలంగాణలో పేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని నాయకులు తెలిపారు. ఇందిరా గాంధీ ఆశయాలకు అనుగుణంగా ప్రజాసంక్షేమం, సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:

తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, నియోజకవర్గ నాయకులు సయ్యద్ గౌస్, వీరేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, కనకమామిడి నరేందర్ గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు నర్సింగ్ రావు, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్, భాష్పక యాదగిరి, కావూరి ప్రసాద్, కట్ల శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శివకుమార్, రాజేష్, ప్రసాద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీహరి, శంకర్ గౌడ్, వెంకటేష్, జగన్, బ్రహ్మానంద రెడ్డి, స్వామి, చెన్నై సాగర్, సురేష్ సాగర్, సందీప్ రెడ్డి, గోపాల్ నాయక్, సామ్రాట్, సంతోష్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్పన ఏకాంత్ గౌడ్, శ్రీజ రెడ్డి, శశిరేఖ, అనిత్ గౌడ్, జయ, శాంత, నాజియా, రిజ్వాన్, రమేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీను నాయక్, సంజయ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు చంద్రమౌళి, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

గేదె దూడలకు నట్టల మందుల నివారణ పంపిణీ

లక్ష్మణ చందా నవంబర్ 19 (మీ వార్త)

మండలంలోని చామన్ పల్లి గ్రామంలో పశువుల డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ పాడి పరిశ్రమలో దూడల పెరుగుదల చాలా ముఖ్యం అందుకే ఈరోజు మన గ్రామంలో గేదె దూడలకు నట్టల నివారణ మందు వేయడం జరిగింది. దూడల కడుపులో నులిపురుగులు ఉండటం వల్ల అవి తిన్న ఆహారం ఒంటికి పట్టవు, దీనివల్ల దూడలు బలహీనంగా మారి, ఎదుగుదల ఆగిపోతుంది. సరైన సమయంలో నట్టల మందు వేయడం వలన దూడల రోగ నిరోధక శక్తి పెరిగి, అవి ఆరోగ్యంగా బరువు పెరుగుతాయి. పశువుల వైద్యుని సలహా మేరకు దూడలకు క్రమం తప్పకుండా నట్టల మందు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో చామన్ పల్లి సర్పంచ్ ఐట్ల లక్ష్మీ సుదర్శన్, ఉప సర్పంచ్ గంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి గంగసాగర్, మాజీ సర్పంచ్ గంగాధర్, వార్డు సభ్యులు మధు, వినోద్ పాల్గొన్నారు.



లక్ష్మీనరసింహా రైస్ మిల్లులో రైతులకు నిలువు దోపిడీ..!

- ట్రాక్టర్ వరిధాన్యం కాంటా పెడితే 50 నుంచి 60 కిలోల వరకు కోత
- రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, యజమానిపై చర్యలు తీసుకోవాలని
- సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్

చిట్యాల: నవంబర్ 19 (మీవార్త)



చిట్యాల మండలంలోని శాంతినగర్ సమీపంలో ఉన్న లక్ష్మీనరసింహా రైస్ మిల్లు యాజమాన్యం రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ ధాన్యం కొనుగోళ్లలో అక్రమ కోతలు విధిస్తోందని సిపిఐ ఎంఎల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆరోపించారు. ఒక ట్రాక్టర్ ధాన్యం కాంటా వేసినప్పుడు 50 నుంచి 60 కిలోల వరకు అదనంగా కోత విధిస్తున్నారని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు.
గత సంవత్సరం కూడా ఇదే రైస్ మిల్లు యాజమాన్యం ధాన్యం కొనుగోళ్లలో ఇదే విధంగా కోతలు విధిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేసిందని, ప్రస్తుతం మరోసారి అదే పరిస్థితి కొనసాగుతోందని మల్లేష్ ఆరోపించారు. ఆరుగాలం కష్టపడి పంట పండించి మిల్లుకు ధాన్యం తీసుకువస్తున్న రైతులకు న్యాయం జరగాల్సిన సమయంలో మిల్లుల యాజమాన్యాలు ఇష్టానుసారంగా కోతలు విధించడం వల్ల రైతులకు ఆర్థికంగా నష్టం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు నిర్ణయించిన నిబంధనలు, మద్దతు ధరలను పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ధాన్యం తూకం విషయంలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరగాలని డిమాండ్ చేశారు.
జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలి
జిల్లా కలెక్టర్ వెంటనే లక్ష్మీనరసింహా రైస్ మిల్లును సందర్శించి క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించాలని మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య సంఘీరాజు నాయకులు గుర్రపు శంకర్ పాల్గొన్నారు.

స్వర్గీయ. ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

నవంబర్ 20,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త



హనంకొండ జిల్లా పరకాల భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ స్వర్గీయ. ఇందిరా గాంధీ జయంతి వేడుకలు సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ సెంటర్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి టీపీసీసీ ఏస్సి సెల్ రాష్ట్ర కమిటీ వైస్ -చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను పూలమాలలువేసి, నివాళులర్పించినారు. ఈ సందర్భంగా డాక్టర్. మడికొండ శ్రీను మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చివరి వరకు ఒక అమ్మ లాగా నిలిచిపోయిన మహా గొప్ప నాయకురాలని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం రఘు, బొచ్చు భాస్కర్, సిలువేరు రాఘవ, సిలువేరు వెంకటేష్, దొమ్మటి ప్రభాకర్, బొచ్చు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఛలో సిద్ధిపేట....



20,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా పరకాల సిద్దిపేట జిల్లా సెంటర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభకు పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య ఆదేశానుసారం సిద్దిపేటకు బయలుదేరిన టీపీసీసీ ఏస్సి సెల్ రాష్ట్ర కమిటీ వైస్ -చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం రఘు, బొచ్చు భాస్కర్, సిలువేరు రాఘవ, వెంకటేష్, దొమ్మటి ప్రభాకర్, బొచ్చు విజయ్ తదితరులు.

అచ్చ విద్యాసాగర్‌కు నాగుర్ల వెంకటేశ్వర్లు ఘన నివాళి

- తెలంగాణ ఉద్యమ సహచరుడి మృతి పట్ల సంతాపం



నవంబర్ 20,11,26 పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనుమకొండ :తెలంగాణ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అచ్చ విద్యాసాగర్ అకాల మరణం పట్ల లితెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు...తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అచ్చ విద్యాసాగర్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అచ్చ విద్యాసాగర్‌తో తనకు ఎన్నో ఏళ్ల అనుబంధం ఉందని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఇద్దరం కలిసి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నామని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలోనూ అంకితభావంతో పనిచేస్తూ, నాయకులు, కార్యకర్తలకు అండగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన మరణం తెలంగాణ ఉద్యమ కుటుంబానికి, ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలకు తీరని లోటని అన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తదితరులు పాల్గొని అచ్చ విద్యాసాగర్‌కు నివాళులర్పించారు.

చరిత్ర పుటల్లో చెరగని సంతకం.
భారత రాజకీయాల్లో ధైర్యానికి ప్రతీక ఇందిరమ్మ!

- సూదనబోయిన ఓంప్రకాష్..
- భారతదేశపు ఉక్కు మహిళ, తొలి మహిళా ప్రధానమంత్రి
- స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు!



నవంబర్ 20,11,20262 పరకాల ప్రతినిధి మన మీ వార్త

భూపాలపల్లి జయశంకర్ జిల్లా కొత్తపల్లి గోరి భారతదేశపు ఉక్కు మహిళ, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఈరోజు గోరికొత్తపల్లి కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కొత్తపల్లి గోరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూదనబోయిన ఓంప్రకాష్ .

ఈ సందర్భంగా ఓంప్రకాష్ మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి మరియు ప్రజాసేవ కోసం ఇందిరా గాంధీ చేసిన విశేష కృషి, త్యాగాలు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆమె ధైర్యసాహసాలు, దృఢమైన నాయకత్వం, ప్రజల పట్ల అంకితభావం నేటి తరానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

దేశ ఐక్యత, అభివృద్ధిలో ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్



చిలుకానగర్, నవంబర్ 19 (మన మీ వార్త):

దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చిలుకానగర్ డివిజన్ పరిధిలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటూ దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. దేశ ఐక్యత, ప్రజా సంక్షేమం, అభివృద్ధి పట్ల ఆమె చూపిన దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకురాలిగా ఇందిరాగాంధీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.
ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉక్కు మహిళ ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం
- మందుముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, నవంబర్ 19 (మన మీ వార్త):



భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వే ఆఫ్ ఇండియా సమీపంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, దేశ సమగ్రత, ఐక్యత, పేదల సంక్షేమం, మహిళా సాధికారత కోసం ఇందిరాగాంధీ అందించిన సేవలు భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు, చూపిన నాయకత్వం నేటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఇందిరాగాంధీ ఆశయాలు, విలువలు, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం పనిచేయడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని పరమేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందిరాగాంధీకి ఘన నివాళులర్పించారు.

ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

- చిట్యాల లో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు
- ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల నివాళు లర్పించిన
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దబ్బేట అనిల్

చిట్యాల నవంబర్ 19 మీవార్త

చిట్యాల మండల కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి,ఉక్కు మహిళ ఇందిరాగాంధీ 109వ జయంతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బేట అనిల్ ఆధ్వరంలో వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా దబ్బెట అనిల్ మాట్లాడుతూ...భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని తెలిపారు. ఆమె ఆశయాలు,సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకొవాలని పేదల సంక్షేమం కోసం బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచనం





వంటి సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టారని కొనియాడారు. ఆమె ఆశయాలను కొనసాగించడమే మనందరి బాధ్యత ఇందిరాగాంధీ చూపిన ధైర్యం, నాయకత్వ లక్షణాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆమె బాటలోనే పయనిస్తుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ జిల్లా అధికార ప్రతినిధి స్పోక్స్ పర్సన్ దొడ్డి కిష్టయ్య సర్పంచులు కొడారి అశోక్ సిరిపెల్లి జంపయ్య కొడారి ఓదెలు మటికే సుజాత రవీందర్ మాజీ సర్పంచులు చిలుకల రాయకోమురు కొక్కుల సదానందం మాజీ ఎంపీటీసీలు గుర్రపు సునీత తిరుపతి కట్కూరి పద్మ నరేందర్ మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడుముద్దన నాగరాజు మండల నాయకులునల్ల రాజిరెడ్డి మెరుగు సంపత్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర లక్ష్మణ్ గౌడ్. కావటి మల్లయ్య కంచర్ల కిష్టయ్య కొర్రి సాంబశివుడు కొర్రి మైసయ్య గోల్కొండ సారయ్య ఆరేపల్లి నరసింహా రాములు సరిగొమ్ముల సదయ్య టౌన్, గ్రామశాఖ అధ్యక్షులు గంగాధర్ రవీందర్ రేగురి సమ్మిరెడ్డి గజ్జి రవి వార్డు సభ్యులుశనిగరపు మొగిలి తీగల నాగరాజు లియూత్ కాంగ్రెస్ నాయకులుసర్వ శరత్ దూడపాక సురేష్ ఏకు కిషన్ భైరిశెట్టి మహేందర్ దుడపాక సురేందర్ అసంపల్లి సదానందం బండారి నరేష్ కానుగుల రాజు మాశవేణి రవి తదితరులు పాల్గొన్నారు

శ్రీనగర్ కాలనీలో రూ.1.03 కోట్లతో బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను పరివేక్షించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

- నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, కాలనీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

బీరప్ప గడ్డ, నవంబర్ 19 (మన మీ వార్త):

బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో రూ.1 కోటి 3 లక్షల వ్యయంతో చేపడుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా నిర్మాణ పనులను పరిశీలించిన ఆమె కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. బాక్స్ డ్రైన్ నిర్మాణంలో డ్రైన్ లెవెల్స్‌ను ఖచ్చితంగా సరిచూసుకోవాలని, బీరప్పగడ్డ వాటర్ ట్యాంకుల నుంచి



ఇరిగేషన్ నాలా వరకు ప్రవహించే వర్షపు నీరు ఈ డ్రైన్ ద్వారానే వెళ్లనున్నందున నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అలాగే నిర్మాణ పనుల సమయంలో కాలనీ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లేందుకు, తిరిగి ఇళ్లలోకి చేరేందుకు అవసరమైన ర్యాంపులను ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఎలాంటి



అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి బాక్స్ డ్రైన్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాలనీ అధ్యక్షుడు ఓం ప్రకాష్, సభ్యులు ప్రభాకర్ రెడ్డి, అంజన్న, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరకాల పల్లెటూరా, పట్టణమా.!7మండలాలకు కేంద్రబిందువైన పరకాలకు ఈ దుస్థితి ఎందుకు?

- అభివృద్ధికి రాజకీయ అడ్డంకులా? పాలకుల నిర్లక్ష్యమా?
- ఒకప్పుడు వాణిజ్యానికి చిరునామాగా వెలిగిన

నవంబర్ 20,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా పరకాల.. నేడు అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న దుస్థితి ఏర్పడిందని పరకాల మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గండె వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒకప్పుడు ప్రత్యేక వాణిజ్య కేంద్రంగా పేరుగాంచిన పరకాల పట్టణం నేడు అభివృద్ధిలో వెనుకబడటం బాధాకరమన్నారు. దామెర, ఆత్మకూరు, శాయంపేట, రేగొండ, మొగుళ్లపల్లి, కమలాపూర్, భూపాలపల్లి, కాటారం తదితర ప్రాంతాల ప్రజలకు విద్య, వైద్యం, వ్యవసాయం, ఎరువులు, పురుగుమందులు, కిరాణా, వస్త్రాలు, వివాహాది శుభకార్యాల కొనుగోళ్లకు పరకాల ప్రధాన కేంద్రంగా ఉండేదని గుర్తుచేశారు.

చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రతిరోజూ వేలాదిమంది పరకాలకు వచ్చి వ్యాపార లావాదేవీలు నిర్వహించేవారని, ఒకప్పుడు వ్యాపారాలతో కళకళలాడిన పరకాల నేడు తన పూర్వ వైభవాన్ని కోల్పోతున్న పరిస్థితి కనిపిస్తోందన్నారు.

పరకాల అభివృద్ధి ఎందుకు ఆగిపోయింది?

ఏడు మండలాలకు కేంద్రబిందువుగా ఉన్న పరకాలలో పారిశ్రామిక అభివృద్ధి ఎందుకు జరగడం లేదు? మెరుగైన రహదారులు, ఆధునిక మార్కెట్ సదుపాయాలు, నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు, యువతకు ఉపాధి అవకాశాలు ఎందుకు అందుబాటులోకి రావడం లేదు? పట్టణానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై పాలకులు ఎందుకు ప్రత్యేక దృష్టి సారించడం లేదని ప్రశ్నించారు.

జిల్లా హోదాకు పరకాల ఎందుకు నోచుకోలేదు?

భౌగోళికంగా, వాణిజ్యపరంగా, ప్రజా అవసరాల పరంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన పరకాలకు జిల్లా హోదా ఎందుకు దక్కలేదని ప్రశ్నించారు. జిల్లా ఏర్పాటు సమయంలో పరకాలను పరిగణనలోకి తీసుకోకపోవడానికి గల కారణాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో గత, ప్రస్తుత ప్రజాప్రతినిధులు చేసిన ప్రయత్నాలపై కూడా చర్చ జరగాలని పేర్కొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి జరగాలి!

పరకాల అభివృద్ధి విషయంలో రాజకీయ పార్టీల మధ్య సమన్వయం అవసరమని, ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం కాకుండా వాటిని కార్యరూపంలో పెట్టాలని సూచించారు. రాజకీయ విభేదాలకు అతీతంగా అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, అధికారులు, వ్యాపారవేత్తలు, ప్రజాసంఘాలు కలిసి పరకాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలన్నారు.

పరకాలకు పారిశ్రామిక అభివృద్ధి, మెరుగైన రహదారులు, విద్యా, వైద్య సంస్థలు, వ్యవసాయ మార్కెట్ సదుపాయాలు, యువతకు ఉపాధి అవకాశాలు, పట్టణ సుందరీకరణ వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ అవసరమన్నారు.

పరకాల ప్రజలకు కావాల్సింది రాజకీయ విమర్శలు కాదు.. అభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణ.

ఒకప్పుడు ఏడు మండలాల ప్రజలకు అండగా నిలిచిన పరకాల నేడు అభివృద్ధి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో పాలకులు ఆలోచించాలన్నారు.

పల్లెటూరి నుంచి పట్టణంగా ఎదిగిన పరకాల మళ్లీ పల్లెటూరి స్థాయికి పడిపోయిందా? లేక అభివృద్ధి అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయిందా? అన్న ప్రశ్నకు పాలకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పరకాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికను అమలు చేయాలని గండె వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

పరకాల పూర్వ వైభవం తిరిగి రావాలి.. ఏడు మండలాల ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు కేంద్రంగా పరకాల మళ్లీ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి.

బెస్ట్ కౌన్సిలర్ నేషనల్ అవార్డును అందుకున్న మండల కోటేశ్వరరావు

హైదరాబాద్, నవంబర్ 19 (మన మీ వార్త):

పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్.కే. నగర్ డివిజన్ మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావు 2026 సంవత్సరానికి గాను బెస్ట్ కౌన్సిలర్ -- నేషనల్ అవార్డు అందుకున్నారు. నవంబర్ 15న ఢిల్లీలోని కరోల్ బాగ్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 20వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ (బి ఎస్ ఏ) జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు. సుబ్రమణియన్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సాహిత్యాన్ని ప్రోత్సహిస్తూ, ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో అకాడమీ ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులు, సంఘసేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థలకు జాతీయ స్థాయి అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ 20వ జాతీయ మహాసభకు దేశంలోని 28 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు (డెలిగేట్స్) హాజరైనట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడు మాన్వీర్ సింగ్ పర్చా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం. గౌతమ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తెలంగాణ సంపత్ నియామకం

- యువత అభ్యున్నతికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడి

చిలుకానగర్, నవంబర్ 19 (మన మీ వార్త):



భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ సంపత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకంపై తెలంగాణ సంపత్ హర్షం వ్యక్తం చేస్తూ, తనకు ఈ బాధ్యత అప్పగించడంలో ప్రోత్సాహం, సహకారం అందించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. యువత అభ్యున్నతికి, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.“పదవి నాకు అలంకారం కాదు.. పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసే బాధ్యత” అనే నినాదంతో ప్రజాసేవకు, పార్టీ కార్యక్రమాలకు అంకితమై పనిచేస్తానని తెలంగాణ సంపత్ స్పష్టం చేశారు.

పేద విద్యార్థికి వరల్డ్ విజన్ 40,000 రూపాయలు ఆర్థిక సహాయం

లక్ష్మణ్ చందా నవంబర్ 19 (మీ వార్త)



మండలంలోని చామన్ పల్లి గ్రామంలో వరల్డ్ విజన్ ఆధ్వరంలో శ్రీ పోచమ్మల రాహుల్ కి 40,000 చెక్కు ఇవ్వడం జరిగింది. గతంలో గ్రామంలో కోతుల బెడదతో రాహుల్ ని వెంబడించగా రాహుల్ పరిగెత్తి ప్రమాదవశాత్తు పడి కాలు విరగడం జరిగింది. పేద విద్యార్థి కావడంతో విజన్ వరల్డ్ వారు నలభై వేల రూపాయల చెక్కు ఇవ్వడం జరిగింది ఇందులో. విజయవాడ మేనేజర్ స్థానిక సర్పంచ్ లక్ష్మీ సుదర్శన ఉప సర్పంచ్ గంగారెడ్డి మాజీ సర్పంచ్ గంగాధర్ పాల్గొనడం జరిగింది.

మనుబోతుల గడ్డలో ఘనంగా అనునిత శారీ ఫంక్షన్



ఖానాపురం నవంబర్ 19(మల్లేష్ మీవార్త ప్రతినిధి) :

ఖానాపురం మండలం మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన ములుకుంట్ల యాకయ్య -- మాధవి దంపతుల ఏకైక కుమార్తె అనునిత శారీ ఫంక్షన్ గురువారం గ్రామంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్ రావు, నర్సంపేట మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , గ్రామ సర్పంచ్ ఆబోతు అశోక్ -- శ్రీలత హాజరై అనునితను ఆశీర్వదించారు. చిన్నారి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మనుబోతులగడ్డ సర్పంచ్ ఆబోతు అశోక్ -- శ్రీలత, ఉప సర్పంచ్ గొడుగు రమ, యాకన్న, బీఆర్ ఎస్ నాయకులు కాస ప్రవీణ్, వల్లెపు శ్రీను, ఎస్.కె. మస్తాన్, బుస అశోక్, నాయకులు బోదాసు ఐలయ్య, ఎస్.కె. నాగుల్ మీరా, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, బంధుమిత్రులు పాల్గొని అనునితకు ఆశీస్సులు అందజేశారు.

ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

- కాసిపేటలో ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు

కాసిపేట, నవంబర్ 19:(మన మీ వార్త మండల ప్రతినిధి)



భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను గురువారం కాసిపేట మండల కేంద్రంలోని ఆమె విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పన్నాల మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాసిపేట సర్పంచ్ నీలా, ఉపసర్పంచ్ రమేష్, మద్దిమడ సర్పంచ్ ఆడ దివ్య జంగు, నస్పూరి నర్సింగ్, ఏనుగు తిరుపతిరెడ్డి, రాపర్తి శ్రీను, మద్దివేణి వేణు, నాంపాని రాజు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మణ్‌చందాలో ముదిరాజ్ మహాసభ జెండా పండుగ పోస్టర్ల విడుదల

లక్ష్మణ్‌చందా, నవంబర్ 19(మీ వార్త)



తెలంగాణ ముదిరాజ్ మహాసభ నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో లక్ష్మణ్‌చందా మండల కేంద్రంలో జెండా పండుగ పోస్టర్లను విడుదల చేశారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు, నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా పండుగ నిర్వహించి, ముదిరాజ్ సంఘం వద్ద జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాతర్ల హరీష్ ముదిరాజ్, గైనం ముత్యం, మల్లాపూర్ ఉడుత రాజేశ్వర్ , ముద్రవోయిన వినేష్, బొజ్జ అశోక్, ఎర్రవోయిన సురేష్, గంగయ్య, భూమి రవి, పీచరా ఉప సర్పంచ్ గుర్రం వినీత్, రెడ్డేం రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు మహిళకు ఘన నివాళి..

జవహర్ నగర్‌లో ఇందిరమ్మ జయంతి వేడుకలు!

- ఇందిరా గాంధీ స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుండాలి - శాంతి కోటేష్ గౌడ్

జవహర్ నగర్ , నవంబర్ 19(వార్త ప్రతినిధి)



భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా ప్రపంచఖ్యాతి గాంచిన స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు జవహర్ నగర్ డివిజన్-3 కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

మాజీ మేయర్ మరియు జవహర్ నగర్ డివిజన్-3 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం...

దేశ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి, మహిళా సాధికారతకు మరియు దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన విశేష సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ...

“ఇందిరా గాంధీ దేశం కోసం చేసిన సేవలు, తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు భారత చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయి. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ఆమె జీవితం ఒక గొప్ప స్ఫూర్తి. బ్యాంకుల జాతీయీకరణ, పేదరిక నిర్మూలన, దేశ రక్షణ విషయంలో ఆమె చూపిన తెగువ నేటి తరానికి ఆదర్శం” అని పేర్కొన్నారు.

ఆమె చూపిన ధైర్యం, ఆత్మవిశ్వాసం, ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాసేవలో నిరంతరం ముందుండాలని పిలుపునిచ్చారు.

హాజరైన ప్రముఖులు...

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ కల్లేపల్లి సదానంద్, జిల్లా అధికార ప్రతినిధి అనంతలక్ష్మి, ఉపాధ్యక్షులు మాట్ల వినయ్, అబ్బాగోని రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి డి.ఎస్.ఎస్. వెంకటేశ్వర్, గజ్వేల్ శంకర్, కోశాధికారి పొలాస కిరణ్, ఎస్సీ బ్లాక్ అధ్యక్షులు మాట్ల శ్రీను, ఎస్సీ డివిజన్ అధ్యక్షులు సాయి కిరణ్, యూత్ అధ్యక్షులు సోమేశ్వర చారి, వీర్ల భుజంగం, రాజు యాదవ్, గండి సునీత, చింత విజయ, పుష్ప, అజయ్, మధు, జూలేక, గౌతమీ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీసీపీ

- నేరాల నియంత్రణలో నిర్లక్ష్యం వద్దు.. విధుల్లో అప్రమత్తంగా ఉండాలి: డీసీపీ ఎ.భాస్కర్

కాసిపేట, నవంబర్ 19: (మన మీ వార్త మండల ప్రతినిధి)





పోలీసు అధికారులు, సిబ్బంది విధుల నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ సూచించారు.

గురువారం దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి, సిబ్బంది విధుల నిర్వహణ తీరును సమీక్షించారు. స్టేషన్‌లో నమోదవుతున్న కేసులు, ఆన్‌లైన్ కేసుల నమోదు, ఈ-సాక్ష్య, ఈ-సమన్ల అమలు, దర్యాప్తులో ఉన్న కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసుల పురోగతిపై ఎస్ఐ గంగారాంను వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించి పలు సూచనలు చేశారు. రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులు, నేర చరిత్ర కలిగిన వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, వారి నివాసాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు.పోలీస్‌స్టేషన్‌లో 5ఎస్ నిర్వహణ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి అధికారి, సిబ్బంది సీసీటీఎన్ఎస్ విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలు, వ్యాపారులు తమ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని, నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని డీసీపీ ఎ.భాస్కర్ పేర్కొన్నారు.

విద్యుత్ మోటార్ల దొంగల ముఠా అరెస్ట్

- ముగ్గురు ప్రధాన నిందితులు

- నలుగురు బాలురు

- రూ.18.44 లక్షల విలువైన 84 మోటార్లు

- నాలుగు వాహనాలు స్వాధీనం

నర్సంపేట, నవంబర్ 19 (మల్లేష్ మీవార్త ప్రతినిధి) :



వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ నీటి మోటార్లను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను నర్సంపేట పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేయగా, మరో నలుగురు బాలురను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.18,44,800 విలువైన 84 విద్యుత్ మోటార్లతో పాటు దొంగతనాలకు ఉపయోగించిన నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసు వివరాలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ గురువారం మీడియా సమావేశంలో వెల్లడించారు. గురువారం ఉదయం నర్సంపేట ఎస్ఐ రాజన్ బాబు పోలీసు సిబ్బందితో కలిసి రాజుపేట క్రాస్‌రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ట్రాలీ ఆటో, ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న ఏడుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.వరంగల్ సీసీఎస్ పోలీసుల సహకారంతో విచారణ చేపట్టగా, నిందితులు డీజే ఆపరేటర్లుగా, స్టేజ్ డెకరేషన్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు వెల్లడైంది. జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ వ్యవసాయ బావుల వద్ద ఉన్న విద్యుత్ నీటి మోటార్లను దొంగిలిస్తున్నట్లు విచారణలో తేలింది.

నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపురం, నెక్కొండ, ములుగు మండలాల పరిధిలోని పలు శివారు గ్రామాల్లో ఈ ముఠా దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. దొంగిలించిన మోటార్లను రాజుపేట గ్రామ శివారులోని చెట్ల పొదల్లో దాచిపెట్టినట్లు నిందితులు వెల్లడించడంతో పోలీసులు అక్కడ తనిఖీలు నిర్వహించి 84 మోటార్లను స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టయిన ప్రధాన నిందితులు: హంస ప్రశాంత్ (27), అన్న శివప్రసాద్ (22), ఎస్.కె. దస్తగిరి అలియాస్ పైర్ (20),వీరితో పాటు మరో నలుగురు బాలురను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

84 విద్యుత్ నీటి మోటార్లు (రూ.18,44,800 విలువ) ;ఒక ట్రాలీ ఆటో,ఒక ప్యాసింజర్ ఆటో ,ఒక పల్సర్ మోటార్ సైకిల్ ,ఒక షైన్ మోటార్ సైకిల్ ను నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామ శివారు ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించినా, మోటార్ల దొంగతనాలు జరిగినా వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. దొంగతనాల నివారణలో పోలీసులకు సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ఈస్ట్ జోన్ డీసీపీ నగదు రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ముస్కా శ్రీనివాస్, ఎస్ఐ రాజన్ బాబు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు హరికృష్ణ, రాఘవేందర్ రావు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాగి వీరాచారిపై చర్యలు తీసుకోవాలి.. సీబీసీఐడీతో విచారణ జరిపించాలి

- అరెస్టు చేసి పీడీ యాక్ట్ నమోదు చేయాలని చీఫ్ జస్టిస్‌కు క్రైస్తవ సంఘాల ఫిర్యాదు

హైదరాబాద్, నవంబర్ 19 (మన మీ వార్త):





హెబ్రోన్ చర్చి వ్యవహారాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాగి వీరాచారి అలియాస్ పీటర్ చారిపై సమగ్ర విచారణ జరిపి, అరెస్టు చేసి పీడీ యాక్ట్ నమోదు చేయాలని, సీబీసీఐడీ, ఏసీబీ, విజిలెన్స్, టాస్క్‌ఫోర్స్ సంస్థల ద్వారా దర్యాప్తు చేపట్టాలని పలు క్రైస్తవ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు నేరాలకు సంబంధించిన వివరాలతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు అందించినట్లు క్రైస్తవ ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు జెరూసలేం మత్తయ్య తెలిపారు.రాగి వీరాచారి గతంలో అశ్వాపురం ప్రభుత్వ వాటర్ ప్లాంట్‌లో ఉద్యోగుల జీతాల నగదు రూ.3,07,810 చోరీ చేసిన కేసులో మణుగూరు పోలీసులు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. జైలు శిక్ష నుంచి తప్పించుకునేందుకు పోలీసు, జైలు అధికారులను ప్రలోభపెట్టి రికార్డులు ధ్వంసం చేయించాడని, అనంతరం సుప్రీంకోర్టులో అనారోగ్య కారణాలను చూపి శిక్షను తొమ్మిది నెలలకు తగ్గించుకున్నాడని ఆరోపించారు.తదుపరి తన భార్య ధనలక్ష్మితో కలిసి క్రైస్తవ మతంలోకి మారి, సత్ప్రవర్తనతో జీవిస్తానని నమ్మబలికి హెబ్రోన్ చర్చి పెద్దల వద్ద సహాయకుడిగా చేరాడని తెలిపారు. చర్చి ట్రస్టు, సొసైటీ మధ్య వివాదాలను ఆసరాగా చేసుకొని తన భార్య, కుమారుడు రాగి రవికాంత్ చారి, అనుచరులతో కలిసి సంస్థపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడని ఆరోపించారు.

భక్త్ సింగ్ స్థాపించిన హెబ్రోన్ చర్చికి దేశవ్యాప్తంగా సుమారు ఐదు వేల సంఘాలు ఉన్నాయని, వాటి నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయని, పోలీసులకు లంచాలు ఇస్తూ పాస్టర్లు, మహిళా సేవకులపై వేధింపులు, తప్పుడు కేసులు పెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చర్చికి వచ్చే విరాళాలు, ఆదాయాన్ని పారదర్శకంగా లెక్కలు చూపకుండా దుర్వినియోగం చేస్తున్నారని, మహిళా సేవకులకు కనీస వసతులు, ఆహారం కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల వెలుగులోకి వచ్చినట్లు చెబుతున్న సెల్‌ఫోన్ ఆడియోలు, వీడియోల ఆధారంగా పోలీసు అధికారులు, ఏసీబీ అధికారులు, ఇతర అధికారులకు లంచాలు ఇచ్చినట్లు, కోర్టు వ్యవహారాల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ముగ్గురు పాస్టర్లపై తప్పుడు కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. హెబ్రోన్ చర్చి, గోల్కొండ చర్చి, ఇతర శాఖల నుంచి ప్రతి ఆదివారం లక్షలాది రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ దానికి సంబంధించిన లెక్కలు వెల్లడించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.చారిపై ప్రశ్నించే పాస్టర్లు, విశ్వాసులపై భౌతిక దాడులు, తప్పుడు కేసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, హెబ్రోన్ చర్చిని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆధిపత్యం నుంచి విముక్తి కల్పించి, భక్త్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా సంస్థను పునరుద్ధరించాలని క్రైస్తవ సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు జెరూసలేం మత్తయ్య తెలిపారు.

వెంకటరెడ్డి నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ సమస్యలపై హెల్త్ కమిషనర్‌కు ప్రజావాణి ప్రతినిధుల వినతి

- ఆరు నెలలుగా పనిచేయని ల్యాబ్‌ను పునరుద్ధరించాలి.. ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి

వెంకట్ రెడ్డి నగర్, నవంబర్ 19 (మన మీ వార్త):

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతూ ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎర్రం శ్రీనివాస్, తెడ్డు రవీందర్ రావు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ముషారఫ్ ఫారూఖీ (ఐఏఎస్)ను కలిసి వినతిపత్రం అందజేశారు. వెంకటరెడ్డి నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన సందర్భంగా ఆసుపత్రిలో పలు సమస్యలను గుర్తించిన ప్రజావాణి ప్రతినిధులు వాటిని



కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పది పడకలతో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిలో రోగుల వైద్య పరీక్షల కోసం ఏర్పాటు చేసిన ల్యాబ్ గత ఆరు నెలలుగా పనిచేయడం లేదని, దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

అలాగే ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకునే ప్రమాదం ఉందని, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం సరిగా లేక అపరిశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించాలని కోరారు.ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును మెరుగుపరిచేందుకు ఉన్నతాధికారులు ప్రతి నెలా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రతినిధుల వినతిపై కమిషనర్ స్పందిస్తూ, సంబంధిత అధికారికి వినతిపత్రాన్ని అందజేసి, ఆసుపత్రిలోని సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎర్రం శ్రీనివాస్, తెడ్డు రవీందర్ రావు పాల్గొన్నారు.

విద్యార్థినిలు ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి - టేకుమట్ల ఎస్సై అమూల్య

చిట్యాల నవంబర్ 19 మీ వార్త

ఝాన్సీ లక్ష్మీబాయిని విద్యార్థినిలు ఆదర్శంగా తీసుకోవాలని టేకుమట్ల మండల ఎస్సై అమూల్య అన్నారు

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ టేకుమట్ల శాఖ మండల కన్వీనర్ ప్రణయ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి (స్త్రీ శక్తి దివాస్) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి అతిథిగా టేకుమట్ల ఎస్ఐ అమూల్య మరియ ఏబీవీపీ తెలంగాణ ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజు కుమార్ హాజరై ఈ సందర్భంగా ఎస్సై అమూల్య మాట్లాడారు విద్యార్థినిలు ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకొని శారీరక ,మానసిక దృడ సంకల్పంతో ముందుకు సాగాలని సామాజిక మాధ్యమాలకు, దూరంగా ఉండాలని చదువుతోపాటు ఆటలలో ముందుండాలని , బాల్య వివాహాలను వ్యతిరేకించాలని , ఇలాంటి ఇబ్బందులు కలిగిన తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు అనంతరం ప్రాంత హాస్టల్స్ కరీంనగర్ రాజకుమార్ మాట్లాడుతూ స్వతంత్ర సమరంలో ఝాన్సీ లక్ష్మి పోరాటం ఆదర్శనీయమని ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి వాళ్ళు ఎంతోమంది ఈ సమరంలో పాల్గొన్నారని వాళ్లందర్నీ ఆదర్శంగా తీసుకొని ధైర్యంతో ముందుండి సమాజంలో ఉన్నతంగా ఉండాలన్నారు , విద్యార్థులకు ఆత్మ రక్షణ విద్య నేర్చుకోవాలని అందులో భాగంగానే ఏబీవీపీ మిషన్ సాహసి లాంటి కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు, విద్యార్థులను దేశభక్తులుగా





తయారు చేస్తూ వారిని సమాజంలో క్రమశిక్షణ కలిగినటువంటి పౌరులుగా తీర్చిదిద్దుతుంది అన్నారు అనంతరం ఝాన్సీ లక్ష్మీ జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయిని లు, ఏబీవీపీ కార్యకర్తలు బుర్ర అభిగ్న, అబీ రామ్, ఆశిష్,వినీల్ తదితరులు పాల్గొన్నారు.

నగర వ్యర్థాలపై సమగ్ర శాస్త్రీయ అధ్యయనం

- జిడబ్ల్యుఎంసి - ఎంఎస్ఎస్ఆర్ఎఫ్ సంయుక్తంగా వేస్ట్ ఆడిట్‌కు శ్రీకారం
- 90 ఇళ్లతో పాటు వాణిజ్య, సంస్థాగత కేంద్రాల్లో సర్వే
- వ్యర్థాల ఉత్పత్తి, సేకరణ, రీసైక్లింగ్‌పై వివరాల సేకరణ
- ఎస్ హెచ్ జి సభ్యులు, విద్యార్థి వాలంటీర్లకు శిక్షణ

మన మీ వార్త నవంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిడబ్ల్యూఎంసి , నవంబర్ 19:వరంగల్ నగర ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఔవీజ), చెన్నైకి చెందిన ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ (మీూ=ఖీ) సంయుక్తంగా నగరవ్యాప్త వ్యర్థాల అధ్యయనానికి గురువారం శ్రీకారం చుట్టాయి.

వెల్‌కమ్ ట్రస్ట్ (యూకే) ఆర్థిక సహకారంతో అమలవుతున్న నాలుగేళ్ల పరిశోధన, కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఈ అధ్యయనం చేపడుతున్నారు. మీూ=ఖీ, ××ు మద్రాస్, శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యంతో చెన్నై, వరంగల్ నగరాల్లో ప్రజారోగ్యం, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను శాస్త్రీయ ఆధారాలతో బలోపేతం చేయడం దీని లక్ష్యం.

ఖచీ-ఝుఎఱ్ఝ్ రూపొందించిన వేస్ట్ వైజ్ సిటీస్ టూల్ (ఔఝు) ఆధారంగా నగరంలో వ్యర్థాల ఉత్పత్తి, స్వభావం, సేకరణ, పునర్వినియోగం, రీసైక్లింగ్, పారవేత ప్రక్రియలను అధ్యయనం చేయనున్నారు. ఇందులో భాగంగా వివిధ ఆదాయ వర్గాలకు చెందిన 90 ఇళ్లతో పాటు మార్కెట్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, పాఠశాలలు, కార్యాలయాలు, ఆసుపత్రులు, బహిరంగ





ప్రదేశాల్లో సర్వే నిర్వహిస్తారు. వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను పరిశీలించి పునర్వినియోగానికి అవకాశమున్న పదార్థాలను గుర్తిస్తారు.

ఈ అధ్యయనం ద్వారా రోజువారీ వ్యర్థాల ఉత్పత్తి, సేకరణ, సేకరణకు నోచుకోని చెత్త శాతం, రీసైక్లింగ్ స్థాయిలతో పాటు ప్రస్తుత వ్యవస్థలోని లోపాలు, మౌలిక సదుపాయాల అవసరాలపై స్పష్టత రానుంది. తద్వారా భవిష్యత్తులో అవసరమైన పెట్టుబడులు, అభివృద్ధి పనులు, మెరుగైన పారిశుద్ధ్య సేవలకు +ఔవీజ ప్రణాళికలు రూపొందించేందుకు దోహదపడనుంది.

సర్వేయర్లకు శిక్షణ

ఈ నెల 19, 20 తేదీల్లో వరంగల్‌లోని దివ్యదీప్తి భవన్‌లో స్వయం సహాయక సంఘాల సభ్యులు, కాకతీయ విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగం విద్యార్థి వాలంటీర్లకు రెండు రోజుల శిక్షణ నిర్వహిస్తున్నారు. గృహాల్లో ఉత్పత్తి అవుతున్న చెత్త పరిమాణం, వర్గీకరణ, తూకం, వివరాల నమోదు, క్షేత్రస్థాయి సర్వే పద్ధతులు, భద్రతా ప్రమాణాలపై శిక్షణ ఇస్తున్నారు. ప్రాథమిక సన్నాహాలు, సర్వే, విశ్లేషణ, నివేదిక తయారీతో సహా మొత్తం అధ్యయనాన్ని ఏడు వారాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

క్షేత్రస్థాయి సమాచార సేకరణకు 15 రోజులు కేటాయించారు.

ఈ సందర్భంగా +ఔవీజ ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజారెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఇంట్లో రోజూ ఉత్పత్తి అవుతున్న చెత్త పరిమాణం, రకాలను వివిధ పద్ధతుల్లో సేకరించేందుకు విద్యార్థులు, వాలంటీర్లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అధ్యయనం విజయవంతం కావడానికి ప్రజలు మీూ=ఖీ, +ఔవీజ బృందాలకు సహకరించాలని కోరారు.

మీూ=ఖీ ప్రతినిధి డా. ప్రతిభ గణేశన్ మాట్లాడుతూ, ఈ అధ్యయనం ద్వారా నగర వ్యర్థాల నిర్వహణపై శాస్త్రీయ సమాచారం అందుబాటులోకి వస్తుందని, పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, మెరుగైన పారిశుద్ధ్య సేవలకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనకు మార్గం సుగమమవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో +ఔవీజ ఆరోగ్యాధికారి డా. మల్లం రాజేష్, డా. వెంకటేశ్వర్ రావు, డా. సబా, రాజమోహన్ రెడ్డి, ఓంప్రకాష్, అవినాష్, సాయి, అనురాధ, తనిషి, అరవింద్, హరీష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి దారేది? తక్షణమే అధికారులు స్పందించి దారిని ఏర్పాటు చేయాలి.

-బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. మన మీ వార్త నవంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్ నగరంలోని ఓ సిటీ (ూ జఱ్ఎ) మైదానంలో 50 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి నర్సంపేట్ ప్రధాన రహదారి వైపు నుండి ఉన్న దారిని అభివృద్ధి పేరుతో మూసివేయడం పట్ల భారతీయ జనతా పార్టీ (బిజెపి) వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పురాతన దేవాలయానికి ప్రతి మంగళవారం, గురువారం, శనివారం రోజులతో పాటు శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, గురు పౌర్ణమి, ముక్కోటి ఏకాదశి, దసరా నవరాత్రుల సందర్భంగా నగరం నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అలాంటి ప్రసిద్ధ ఆలయానికి దారి లేకుండా చేయడం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తూ, ఈ దేవాలయాన్ని ప్రతిసారి లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇతర మతస్థుల ప్రార్థనా మందిరాలకు లేని నిబంధనలు కేవలం హిందూ దేవాలయాలకే ఎందుకు విధిస్తున్నారని ఆయన ప్రశ్నించారు.



కూడా అధికారులు తక్షణమే స్పందించి, భక్తుల సౌకర్యార్థం దేవాలయానికి దారిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని గంటా రవికుమార్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక ప్రతినిధులు, బిజెపి నాయకులు భాగం హరిశంకర్, గడల కుమార్, ఎరుకల రఘునారెడ్డి, మడిపల్లి నాగరాజు, భరత్ వీర్, రవిరామ్, అల్లి అజయ్, సిద్ధోజు శ్రీను మరియు స్థానికులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి : డీఐజీ నారాయణ నాయక్

(మన మీ వార్త న్యూస్) నవంబర్ 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నిజామాబాద్? పోలీస్? కమిషనరేట్? పరిధిలో ప్రజలకు పోలీసుశాఖ తరపున మెరుగైన సేవలందించాలని డీఐజీ నారాయణ నాయక్? (బాసర జోన్?--2) అన్నారు. గురువారం నగరంలోని 1వ టౌన్? పోలీస్?స్టేషన్?ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీపీ సాయిచైతన్య ఆయకు స్వాగతం పలికారు.

స్టేషన్?లో రికార్డుల పరిశీలన..

స్టేషన్?లోని రికార్డులను నారాయణ నాయక్? క్షుణ్ణంగా పరిశీలించారు. నమోదైన కేసులు వాటి పరిష్కారాలను తెలుసుకున్నారు. సైబర్? క్రైం కేసులపై త్వరితగతిన స్పందించాలని.. స్టేషన్? పరిధిలో సున్నితమైన ప్రాంతాలు ఉన్నందున 24గంటలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ట, గౌరవం మరింత పెరిగే విధంగా అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు.

కేసుల దర్యాప్తును నిర్ణీత సమయంలో పూర్తి చేసి, న్యాయస్థానాల్లో త్వరితగతిన ఛార్జిషీట్?లు దాఖలు చేయాలన్నారు. ప్రతి పోలీస్ సిబ్బంది చట్టాలు, నూతన నేర న్యాయ చట్టాలు, పోలీస్ విధివిధానాలు, సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. డయల్ 112పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని..సిబ్బంది క్రమశిక్షణలో ఉండాలని సూచించారు.

రేషన్‌కార్డు ఉన్నవారికే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా : కలెక్టర్ ఇలా త్రిపాఠి

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం జిల్లాలో సాఫీగా అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ మేరకు కలెక్టరేట్?లో సంబంధిత శాఖ అధికారులతో సమావేశం అయ్యారు.

ఈనెల 20వ తేదీ నుంచి వివరాల సేకరణ..

జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్యాలయాలు, మండల కేంద్రాల్లోని గ్రామ పంచాయతీలలో జీవిత బీమా వివరాల నమోదు కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్? పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీ నుండి వివరాల నమోదు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ మొత్తం ఆన్?లైన్?లో చేయాల్సి ఉన్నందున ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వివరాలు నమోదు చేసే ఆపరేటర్లు క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎంపీడీవోలు నిశిత పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఆహార భద్రత కార్డు నెంబర్ ఆధారంగా ఆన్?లైన్?లో వివరాలు నమోదు చేసిన మీదట బీమా చేసుకున్న వ్యక్తి మొబైల్ ఫోన్?కు సమాచారం వస్తుందని అన్నారు.

రిజిస్ట్రేషన్? వివరాలు పక్కాగా..

రిజిస్ట్రేషన్ వివరాలను ప్రత్యేకంగా రిజిస్టర్ లో పొందుపరుస్తూ, రోజువారీగా నివేదిక రూపంలో జిల్లా యంత్రాంగానికి వివరాలు పంపాలని అధికారులను పాలనాధికారి ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, డీఆర్డీవో సాయన్న, నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ కాళోజీ కళాక్షేత్రానికి కుడా కార్యాలయం తరలింపు

మన మీ వార్త నవంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



నూతన కార్యాలయాన్ని సందర్శించిన కుడా చైర్‌పర్సన్ గుండు సుధా రాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి హనుమకొండలోని ఆర్డీవో కార్యాలయం పక్కన ఉన్న కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ



(కుడా) కార్యాలయాన్ని బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం రెండవ, మూడవ అంతస్తులోకి తరలించారు.

నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయి సందర్శించారు. కార్యాలయ తరలింపు అనంతరం కుడా లోని ఆయా విభాగాల వారీగా చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి నిర్వహణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాళోజి కళాక్షేత్రంలోని కుడా కార్యాలయం నుండి అధికారులు విధులు నిర్వర్తించనున్నారు.

ఈ కార్యక్రమంలో కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్‌రావుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు తోట సుధాకర్ కు ఉత్తమ ప్రతిభా పురస్కారం

- అభినందించిన తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి

మన మీ వార్త నవంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



హనుమకొండ : హనుమకొండకు చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రజాపక్షం జిల్లా ప్రతినిధి తోట సుధాకర్ కు మరోసారి ఉత్తమ ప్రతిభా పురస్కారం లభించింది. ప్రజాపక్షం దినపత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్ లోని బండ్లగూడలో గల ప్రజాపక్షం పత్రిక కార్యాలయంలో జరిగిన వార్షికోత్సవ సభలో జర్నలిస్టుగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను నగదు రివార్డుతో పాటు మెమెంటో, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి తోట సుధాకర్ ను సన్మానించి అభినందనలు తెలిపారు. నవచేతన విజ్ఞాన సమితి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం సంపాదకులు మక్కెన సుబ్బారావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, నవచేతన విజ్ఞాన సమితి కార్యదర్శి బిఎస్ఆర్ మోహన్ రెడ్డి, కోశాధికారి ఉజ్జిని రత్నాకర్ రావు, నవచేతన గవర్నింగ్ బాడీ సభ్యులు కలవేన శంకర్,బొమ్మగాని ప్రభాకర్, నేదునూరి జ్యోతి, విఎస్ బోస్, ప్రజాపక్షం జనరల్ మేనేజర్ (యాడ్స్) వి. మదన్, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ బి. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

2026--27 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

- డీడీ, గిరిజన సంక్షేమ శాఖ, మహబూబాబాద్

మన మీ వార్త నవంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



మహబూబాబాద్ జిల్లా: ఈ రోజు డిప్యూటీ డైరెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ, మహబూబాబాద్ గారు జిల్లా పరిధిలోని అన్ని గిరిజన సంక్షేమ శాఖ విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు (నవీం), వసతి గృహ సంక్షేమ అధికారులు (ఎఓం)తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్రత్యేక పర్యవేక్షణతో కూడిన స్టడీ అవర్స్ నిర్వహించి, విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని సూచించారు.

అలాగే, పాఠశాలలు మరియు వసతి గృహాల్లో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారికి అవసరమైన ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రధానోపాధ్యాయులు మరియు వసతి గృహ సంక్షేమ అధికారులు విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, అనుమతి లేకుండా పాఠశాలలు మరియు వసతి గృహాలను విడిచివెళ్లరాదని స్పష్టం చేశారు.

విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, మెరుగైన ఫలితాల సాధన మరియు వారి సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని గౌరవ డిప్యూటీ డైరెక్టర్ సూచించారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

మన మీ వార్త నవంబర్ వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆరవ రోజున నేడు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ముగ్గుల పోటీ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కేంద్ర



గ్రంథాలయ అధికారి టి. మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కోశాధికారి కె. కమల హాజరై, ముందుగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు సమర్పించారు.

అనంతరం సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలంకరణ, జ్యోతి ప్రజ్వలన చేశారు.

ఈ నేపథ్యంలో జిల్లా కోశాధికారి మాట్లాడుతూ.. విద్యార్థులు గ్రంథాలయాలను సందర్శించి, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

ఈ సమావేశం అనంతరం ముగ్గుల పోటీని ప్రారంభించారు.

ఈ పోటీలో పట్టణంలోని వివిధ పాఠశాలల నుంచి 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు రజిత, స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రోజా, గ్రంథ పాలకులు ధనలక్ష్మి, సిహెచ్. రవి, బి. పద్మారావు, గ్రంథాలయ సిబ్బంది నరహరి, నిర్మల, మసరం రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ కు నో చెప్పాలి జీవితంలో ముందుకు సాగాలి

మన మీ వార్త నవంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జనగామ నవంబర్ 19:రేపటి భారత దేశ భవిష్యత్తు అయిన నేటి యువత మాదకద్రవ్యాలైన డ్రగ్స్ కు నో చెప్పి మత్తు జోలికి వెళ్లకుండా దూరంగా ఉండాలని జీవితంలో ముందుకు సాగాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఆయన నషా ముక్తి భారత్ కు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతను మత్తు పానీయాలకు దూరంగా ఉంచాలని ప్రభుత్వం సంకల్పించిన ఈ యజ్ఞంలో రెడ్ క్రాస్ సంస్థ చేపట్టిన ప్రచార కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా చైర్మన్ డా. డి. లవకుమార్ రెడ్డి మాట్లాడుతూ జనవరి 12 వరకు యువకులలో అవగాహన కల్పించే ఈ కార్యక్రమం ఉద్యమ రీతిలో కొనసాగుతుందని తెలిపారు. త్వరలో జిల్లా లో నిర్వహించ నున్న కార్యక్రమం రూపొందించి విస్తృత ప్రచారం చేయనున్న ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొని యువకులకు మార్గ నిర్దేశం చేయాలని కోరారు. ఈ రోజు కార్యక్రమంలో రెడ్ క్రాస్ జనగామ జిల్లా కోశాధికారి జి. క్యాథరిన్, స్టేట్ ఎం సి మెంబర్ దొంతుల శేఖర్, జనగాం జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు సిహెచ్ సురేందర్ రెడ్డి, డా. బి .హేమంత్ రాజు, శివరాజ్ యాదవ్, ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ కన్న పరశురాములు, సి హెచ్. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు గూట్ల తిరుపతి దొడ్డి కిష్టయ్య

చిట్యాల నవంబర్ 19 మీవార్త



చిట్యాల మండల కేంద్రానికి చెందిన ఆరేపల్లి సమ్మయ్య ముసాపూరి రవీందర్ కు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం రోజున మండల కేంద్రంలోని బాధితులకు పంపిణీ చేసిన చిట్యాల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కిష్టయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుపేద ప్రజల కష్టాలే తన వృత్తి వ్యాపారంగా ఎంచుకొని నిర్విరామంగా పనిచేస్తున్న సత్తన్న మండలంలోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురై ఆస్పత్రులలో వైద్యం చేసుకోగా ఆర్థికంగా నష్టపోయిన పేద ప్రజలకు వరంగా సీఎం రిలీఫ్ ఫండ్ ను బాధితులకు అందజేయడం జరుగుతుందన్నారు

ఈ నియోజకవర్గంలో పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ను అందిస్తూ తమ దాతృత్వాన్ని చాటుతున్న ఎమ్మెల్యే కు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-వేస్ట్ సేకరణ, తరలింపునకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి

- ప్రతి దశను పర్యవేక్షిస్తూ సమర్థవంతమైన నిర్వహణకు చర్యలు తీసుకోవాలి
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, CDMA డా. టి.కె. శ్రీదేవి

మన మీ వార్త నవంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జి డబ్ల్యు ఎం సి నవంబర్ 19:నగరాల్లో ఈ-వేస్ట్ నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (జణహీూ) డా. టి.కె. శ్రీదేవి మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ-వేస్ట్ సేకరణ, వేరు చేయడం, తరలింపు, శాస్త్రీయ నిర్వహణకు సంబంధించి గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని తొమ్మిది మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డా. టి.కె. శ్రీదేవి మాట్లాడుతూ ఈ-వేస్ట్ నిర్వహణకు ప్రత్యేక సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాంతాలను గుర్తించి నోటిపై చేయాలని సూచించారు. ఈ ప్రక్రియలో ప్రజలను భాగస్వాములను చేస్తూ ఈ-వేస్ట్‌తో పాటు పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, అధీకృత కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

బల్క్ వేస్ట్ జనరేటర్లను పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో తప్పనిసరిగా నమోదు చేయించాలని, ఈ-వేస్ట్ తరలింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక మొబైల్ యాప్ రూపొందించాలని సూచించారు. ఈ యాప్‌లో స్వచ్ఛ ఆటో డ్రైవర్లను అనుసంధానించి, రోజువారీగా ఉత్పత్తి అవుతున్న చెత్త పరిమాణం, సేకరణ, తరలింపు వివరాలు నమోదు చేసేలా చూడాలన్నారు. సులభంగా గుర్తించి సమాచారాన్ని పొందేందుకు సేకరణ కేంద్రాలు, వాహనాలకు క్యూఆర్ కోడ్ విధానాన్ని కూడా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జీడబ్ల్యూఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజారెడ్డి, ఆరోగ్యాధికారి డా. రాజేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవి కుమార్, సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్‌లో కబ్జాదారులకు షాక్

జేసీబీ తో అక్రమ కట్టడాల కూల్చివేత!

- సర్కారు భూముల జోలికి వస్తే సహించం
- తహసీల్దార్ మతిన్ స్ట్రాంగ్ వార్నింగ్

కాప్రా / జవహర్ నగర్ , నవంబర్ 19: (వార్త ప్రతినిధి)





కాప్రా మండల పరిధి జవహర్ నగర్‌లోని సర్కారు భూముల్లో అక్రమంగా వెలిసిన కట్టడాలపై రెవెన్యూ శాఖ గురువారం కొరడా ఝళిపించింది. ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారనే సమాచారం అందడంతో కాప్రా తహసీల్దార్ మతిన్ ఆదేశాల మేరకు అధికారులు రంగంలోకి దిగి భారీ కూల్చివేతలు చేపట్టారు.

గిర్దావర్ సత్యనారాయణ సమక్షంలో, రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో జేసీబీ సాయంతో అక్రమ కట్టడాలను నేలమట్టం చేశారు.

4 సర్వే నంబర్లలో కూల్చివేతలు...

సర్వే నెంబర్లు 600, 611, 696, 821 పరిధిలోని వికలాంగుల కాలనీ, బీరప్పగడ్డ, మోహన్ రావ్ కాలనీ ప్రాంతాల్లో అక్రమంగా వెలిసిన నిర్మాణాలను కూల్చివేసినట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా సర్కారు భూముల్లో వేసిన పిల్లర్లు, ఇల్లను, బేస్మెంట్లను తొలగించారు. కూల్చివేతల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు.

తహసీల్దార్ మతిన్ హెచ్చరిక...

ఈ సందర్భంగా తహసీల్దార్ మతిన్ మాట్లాడుతూ, జవహర్ నగర్‌లోని ప్రభుత్వ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, కబ్జాదారులు కట్టడాలు చేస్తూ ఉంటే సహించేది లేదని హెచ్చరించారు.

"సర్కారు భూములను అమాయక పేదలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులపై ప్రత్యేక నజర్ పెట్టాము. అలాంటి వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ భూముల రక్షణే మా లక్ష్యం. జవహర్ నగర్ ప్రాంతంలోని భూముల్లో ఎలాంటి కట్టడాలు చేపట్టరాదు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు.

పేదలకు అధికారుల సూచన...

సర్కారు భూముల పేరుతో ఎవరైనా తక్కువ ధరకు ప్లాట్లు అమ్ముతామని వస్తే నమ్మి మోసపోవద్దని, ముందుగా రెవెన్యూ కార్యాలయంలో వివరాలు తెలుసుకోవాలని అధికారులు పేద ప్రజలకు సూచించారు. భూముల రక్షణ కోసం ఇలాంటి తనిఖీలు, కూల్చివేతలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం.. ఘనంగా జయంతి వేడుకలు

- ఉప్పల్‌లో ఇందిరా గాంధీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి
- పాల్గొన్న హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

ఉప్పల్, నవంబర్ 19 (మన మీ వార్త):





భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ దివంగత శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరా గాంధీ 'గరీబీ హఠావో' నినాదంతో పేదలు, అణగారిన వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేశారని కొనియాడారు. ల్యాండ్ సీలింగ్ చట్టం అమలు ద్వారా భూమిలేని నిరుపేద దళిత, గిరిజన, బహుజన వర్గాలకు భూమి పంపిణీ చేసి సామాజిక న్యాయానికి బాటలు వేశారని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయీకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆమె చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.అనంతరం హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ఎన్నో సంస్కరణలు చేపట్టి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించారని తెలిపారు. ఆమె స్ఫూర్తితోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ కోఆర్డినేటర్ మహమ్మద్ తౌఫిక్, ఉప్పల్ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల బాబురావు, సీనియర్ నాయకులు గన్నారం విజయ్ కుమార్, మురళీకృష్ణ ముదిరాజ్, జావేద్, చింతల లక్ష్మీనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్, సుమన్ నాయక్, మేకల శివ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బోడుప్పల్ సర్కిల్ పరిధిలో కమిషనర్

వినయ్ కృష్ణారెడ్డి వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు

బోడుప్పల్ సర్కిల్ నవంబర్ 19 (మన మీ వార్త)





మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి , సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ఎ. శైలజా తో కలసి బోడుప్పల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి, సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని అన్ని "గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లను" (చెత్త పేరుకుపోయే అవకాశం ఉన్న ప్రాంతాలు) పరిశీలించి, ఆయా ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు.

అదేవిధంగా, బెల్ మౌత్ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన చోట్ల రోడ్లను విస్తరించి, బెల్ మౌత్‌లను వెడల్పు చేయాలని సూచించారు. తద్వారా వాహనాల రాకపోకలు సులభంగా సాగడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ పనులను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలుగా పరిగణించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

అలాగే, కేబుల్ ఆపరేటర్ల సమన్వయంతో విద్యుత్ స్తంభాలపై ఉన్న నిరుపయోగమైన కేబుల్ వైర్లను తొలగించాలని సూచించారు. ఇప్పటికే సాయినగర్ కాలనీలో చేపట్టిన విధంగానే సర్కిల్ పరిధిలోని అన్ని కాలనీల్లోనూ అనవసరమైన వైర్లను తొలగించి, ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు.

సర్కిల్ పరిధిలోని అన్ని బీటీ రోడ్లపై ఏర్పడిన గుంతలను (జెట్ ప్యాచెస్) విధానం ద్వారా మరమ్మతులు చేపట్టి, రహదారులను ప్రయాణానికి అనువుగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.

పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ స్తంభాలపై అనవసరమైన వైర్ల తొలగింపు, రహదారుల మరమ్మతులు వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టి, నిర్దేశిత సమయంలోగా పనులన్నింటినీ పూర్తి చేయాలని కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఎ. సి. పి. ఈ. నాగి రెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాకేష్ , అసిస్టెంట్ ఇంజనీర్ సాయి కిరణ్ , ఎ. ఈ (ఎస్. డబ్ల్యూ. ఎమ్) మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పన్నెండేళ్ల బాలికపై అత్యాచారం చేసిన యువకుడికి రెండు జీవిత కారాగార శిక్షలు

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

పట్టుమని పన్నెండేళ్లు నిండని పసిబాలిక గృహ అవసరాల కోసం ఇంటినుండి అప్పుడప్పుడు కిరాణ దుకాణంకు వచ్చిపోయేది.అప్పుడే ఒక మగమృగం కన్నుపడింది. ఆ బాలికను రాత్రివేళ సమయంలో కిరాణ షాపుకు బాలిక వచ్చే మధ్యదారిలో మాయమాటలు జెప్పి దగ్గరలో నిర్మాణంలో ఉన్న భవనంలోకి తీసుకుని వెళ్లి భయం కొలిపే విదంగా బెదిరింపులు చేసి తీవ్రమైన లైంగిక దాడులు చేశాడు. ఒకసారి కాదు పలుమార్లు లైంగిక దాడులు.చివరికి కోర్టు విధించిన రెండు జీవిత కారాగార శిక్షలకు గురై నిజామాబాద్ జిల్లా కేంద్ర కారాగారానికి చేరిన ఒక కామపిషాచుడి కథ.ఎంత బలవంతుడైన చట్టం ముందు బాలాదూర్ అని చట్టం నుండి తప్పించుకోలేడని చెప్పిన కోర్టుతీర్పు).

కోర్టు వెలువరించిన 111 పేజీల తీర్పు వివరాలలోకి...

పన్నెండు సంవత్సరాల బాలికపై పలుమార్లు అత్యాచారం చేసిన షేక్ ఏజాజ్ (20) కు రెండు అత్యాచారాల నేరాలో రెండు జీవిత కారాగార శిక్షలు విదిస్తూ నిజామాబాద్ జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు స్పెషల్ సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ గురువారం తీర్పు చెప్పారు . నేరపూరిత బెదిరింపులకుగాను రెండేళ్లు, పోక్సో చట్టంలో పేర్కొన్న మూడు నేరాలకుగాను పన్నెండు సంవత్సరాల చొప్పున కఠిన కారాగార శిక్షలు విదిస్తున్నట్లు తీర్పులో పేర్కొన్నారు. మొత్తం ఆరు నేరాల్లో పదివేల చొప్పున మొత్తం అరవై వేల రూపాయల జరిమానాలు కూడా విధించారు.నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ కు చెందిన షేక్ ఏజాజ్ బోధన్ రోడ్ లో ఉన్న ఒక కాలోని పన్నెండు సంవత్సరాల బాలిక తన తన గృహ అవసరాల కోసమని కిరాణ దుకాణంకు వచ్చివెళ్ళేది గమనించాడు. ఆ బాలికపై అత్యాచారం చేసి లైంగిక వాంఛ తీర్చుకోవాలనే దుష్ట ఆలోచనలు చేశాడు.ఒకరోజు రాత్రి సమయంలో ఒంటరిగా కిరాణ షాపుకు వచ్చి వెళుతున్న బాలికకు మాయమాటలు చెప్పి దగ్గరలో నిర్మాణంలో ఉన్న



ఇంటిలోకి తీసుకుని వెళ్లి నేరపూరిత బెదిరింపులు చేసి పసిపాపపై లైంగిక దాడి జరిపాడు. మీ ఇంటిలో ఎవరికైనా చెపితే చంపివేస్తానని బెదిరించి, నిన్ను అత్యాచారం చేసిన ఫొటోలు, వీడియో సెల్ ఫోన్ లో ఉన్నాయి వాటిని ఇతరుల ఫోన్ లలోకి పంపించి ప్రచారం చేస్తానని బెదిరింపులు చేశాడు.బాలిక బలహీనతను ఆసరా చేసుకుని 2021 సంవత్సరంలో పలుమార్లు లైంగిక దాడులు చేశాడు. ఒకనాడు బాలిక తనకు కడుపు నొప్పి అని తల్లికి చెప్పడంతో ఆమె నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డాక్టర్లకు చూయించింది.డాక్టర్లు మరోమారు రావాలని సూచనలు చేశారు. బాలిక తల్లి తనకు తెలిసిన ఇద్దరుముగ్గురు మెడికల్ ప్రాక్టీస్నర్లకు చూయించింది. అఖరుగా ఒక ప్రాక్టీస్నర్ స్కానింగ్ కు సిపార్సు చేసి రిపోర్టు తీసుకుని రావాలని కోరాడు. సదరు రిపోర్టులో బాలిక ఆరు నెలల గర్భవతిగా ఉన్నదని తేలడంతో ఆమె తన కూతురును ఇలా ఎలా అయిందంటూ అడగటంతో షేక్ ఏజాజ్ అనే వ్యక్తి తనను బెదిరించి, భయపెట్టి పలుమార్లు లైంగిక దాడులు చేసిన విషయం బయటపెట్టింది. ఆమె తన కూతురును వెంటబెట్టుకు వెళ్లి పోలీస్ స్టేషన్ హౌస్ అధికారికి పిర్యాదు చేసింది. పిర్యాదుననుసరించి సమగ్ర నేర విచారణ చేసిన పోలీసులు సాక్షుల వాంగ్మూలాలు, ముద్దాయి షేక్ ఏజాజ్ నేర ఒప్పుకోలు పంచానామా, పోరెన్సిక్ రిపోర్ట్, డిఎన్ఎ రిపోర్ట్, బాలిక ప్రసవానంతరం జన్మనిచ్చిన ఆ తరువాత రెండురోజులకే మృతి చెందిన మృతశిశువు డిఎన్ఎ రిపోర్ట్ తో కూడిన చార్జీషీట్ ను కోర్టులో సమర్పించారు.(బాలిక ఆరు నెలల గర్భవతిగా ఉన్నందున అబార్షన్ చేయడం మూలంగా బాలిక మృతి చెందే అవకాశం ఉన్నదనే డాక్టర్ల సలహా మేరకు తొమ్మిది నెలల అనంతరం బాలిక ప్రసవించింది)అభియోగ పత్రం అదారంగా నేర న్యాయ విచారణ నిర్వహించిన పోక్సో స్పెషల్ జడ్జి దుర్గా ప్రసాద్ మొత్తం పదిహేను మంది సాక్షుల సాక్ష్యాలను నమోదు చేసుకుని, పద్నాల్గు ధ్రువీకరించుకున్న పత్రాలు మార్క్ చేసి మరొక వస్తుగత సాక్ష్యాన్ని పరిగణలోకి తీసుకుని, పోరెన్సిక్ రిపోర్ట్, డిఎన్ఎ రిపోర్ట్,ఇవన్ని అధ్యయనం చేసిన జడ్జి దుర్గా ప్రసాద్ ముద్దాయి షేక్ ఏజాజ్ పై నేర అభియోగాలు రుజువు అయినట్లు తీర్పు చెప్పారు.ఇండియన్ పినల్ కోడ్ సెక్షన్ 376(ఎ బి) పన్నెండు సంవత్సరాల బాలికపై అత్యాచారం చేసిన నేరానికి గాను జీవిత కారాగార శిక్ష, సెక్షన్ 376 (2)(ఎన్) పదే పదే అత్యాచారం చేసిన నేరంకుగాను జీవిత కారాగార శిక్ష, సెక్షన్ 506 నేర పూరిత బెదిరింపులు నేరంకుగాను రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్షలు విధించారు.పోక్సో చట్టంలోని సెక్షన్ 5 (ఎల్) పన్నెండు సంవత్సరాల బాలికపై అత్యాచారం నేరంకుగాను పన్నెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, సెక్షన్ 5 బాలికను గర్భవతిని చేసి అత్యాచారం నేరంకుగాను పన్నెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, సెక్షన్ 5 (ఎమ్) పన్నెండు సంవత్సరాల బాలికను లైంగిక దాడి చేసిన నేరంకుగాను పన్నెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష లు విదిస్తూన్నట్లు న్యాయమూర్తి దుర్గా ప్రసాద్ తమ తీర్పులో తెలిపారు. ఆరు శిక్షలలో పదివేల చొప్పున మొత్తం అరవై వేలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా ఆరు నెలల చొప్పున జైలుశిక్షలు అనుభవించాలన్నారు.శిక్షలన్నీ ఏకకాలంలో అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరసింహ రెడ్డి పోలీసుల తరపున ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

-బాధిత బాలికకు ఐదు లక్షల రూపాయల పరిహారానికై నిజామాబాద్ జిల్లా న్యాయసేవ సంస్థకు సిపార్సు

తీవ్రమైన శరీరక, మానసిక హింసలకు, లైంగిక దాడులకు గురైన బాలికకు ఐదు లక్షల రూపాయల పరిహారం నిజామాబాద్ జిల్లా న్యాయసేవ సంస్థ అందజేయడానికి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని జడ్జి దుర్గా ప్రసాద్ తమ తీర్పులో సిపార్సు చేశారు.

1104 యూనియన్ నిజామాబాద్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా రఘువీర్ అశోక్

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



విద్యుత్ శాఖ కు సంబందించిన 1104 యూనియన్ నిజామాబాద్ డివిజన్ ఎన్నికలు హోరా హోరిగా సాగాయి. పోటీదారులు పోటీ చేసేందుకు ఆసక్తి చూపించడంతో నాయకులు రఘునందన్, రాజేందర్ గౌడ్ ఎన్నికలు జరిపించారు. ఏకగ్రీవం చేద్దామని పోటీదారులను బుజ్జగించిన, ససేమిరా అనడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి, పోటీలో నిలబడే వారి నుంచి నామినేషన్లు స్వీకరించారు. డివిజన్ అధ్యక్ష పదవికి రఘురాజ్, సాయినాథ్ రెడ్డి పోటీలో నిలిచారు. మొత్తం 184 ఓట్లు పోలవగా 133 ఓట్ల తో రఘువీర్ అధ్యక్షునిగా గెలుపొందాడు. కార్యదర్శి గా అశోక్, ఖాశిం బాబు పోటీలో ఉండగా 100 ఓట్లతో అశోక్ విజయం సాధించాడు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా ముగ్గురు బరిలో నిలవగా, ప్రవీణ్ 77 ఓట్లు సాధించి గెలుపొందాడు. ఇందులో ఇద్దరు ఏఎల్ఎంలు కమలాకర్, సుంకరి నాగన్న కాగా, లైన్ మెన్ ప్రవీణ్ ఉన్నాడు. అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఇద్దరు పోటీ చేయగా, ప్రశాంత్ కు 74 ఓట్లు రాగా, పఠాన్ 110 ఓట్లు సాధించి విజయం సాధించాడు. పోటాపోటి జరిగిన ఎన్నికలలో గెలుపొందిన వారిని రఘునందన్, రాజేందర్ గౌడ్, లింగం, నరేందర్ నాయక్ అభినందించారు.

మినీ ట్యాంక్ బండ్ నిర్వహణ భాధ్యతలను కార్పొరేషన్ కు అప్పగించండి

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నగరంలోని రఘునాథ చెరువు మినీ ట్యాంక్ బండ్ నిర్వహణను కార్పొరేషన్ అధికారులకు అప్పగించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సూచించారు. గురువారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మినీ ట్యాంకు పండు పై మరమ్మత్తులు చేయించి, వాటి నిర్వహణను కార్పొరేషన్ అధికారులకు అప్పగించాలని తెలిపారు. నగరవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించిన మినీ ట్యాంక్ బండ్ పై సకల సౌకర్యాలు కల్పించాలన్నారు. వీలైనంత తొందరగా అప్పగించాలని ఆదేశించారు.

మున్సిపల్ కమిషనర్ తో భేటీ..

మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ తో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ప్రధానంగా బోధన్ రోడ్ లో గల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పరిస్థితి, పాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద వెజ్ నాన్ వెజ్ మార్కెట్, అమ్మ వెంచర్ సమీపంలో బ్రిడ్జి ప్రతిపాదనలు తదితర అంశాలపై చర్చించారు. నగరంలోని రోడ్లపై ప్యాచ్ వర్క్, రూ.5 కోట్ల స్పెషల్ ఫండ్ స్టేటస్ ను అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు.





- సిద్ధిపేట వేదికగా ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం.
- పెన్షన్ లతో పేదవారికి చేయూత ఇస్తున్నాం.
- కుల,మత,ప్రాంత,రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ సంక్షేమ పథకాలు.

మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి నవంబర్ 19

బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి,పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేసి,దేశ ఐక్యత,సమగ్రత కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేనివని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రణవ్ పాల్గొని, ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకం అందజేస్తామని,నియోజకవర్గానికి కొత్తగా 4,336 పెన్షన్ మంజూరు అయ్యాయని,సిద్ధిపేట వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర భీమా పథకాన్ని ప్రారంభిస్తారని అలాగే ఇందిరమ్మ చీరల పంపిణీ,నూతనంగా పెన్షన్ మంజూరు అయిన వారికి నిధులు మంజూరు చేస్తారని తెలిపారు.సిద్ధిపేట వేదికగా జరిగే ఈ బహిరంగ సభకు భారీ స్థాయిలో పార్టీనాయకులు పాల్గొంటున్నారని అన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయం

- జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎస్టీ సెల్ నాయకులు మెగావత్ సురేష్ నాయక్

పటాన్‌చెరు నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి:



భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, దివంగత శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా అమీన్‌పూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. అమీన్‌పూర్ ఎస్టీ సెల్ నాయకులు మెగావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా అంజలి ఘటించారు.ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఇందిరాగాంధీ అందించిన సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఇందిరాగాంధీ ధైర్యసాహసాలు, నాయకత్వ పటిమ ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మున్నా, అమీన్‌పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానం ధర్మకర్త కుమ్మరి మహేష్, ఆలయ ధర్మకర్త కుంచం ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఇందిరాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

నవంబర్ 25న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ

- డిసెంబర్ 10 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ.. 30న తుది జాబితా విడుదల
- అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలి

మన మీ వార్త నవంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్, నవంబర్ 19:గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా రూపకల్పన, సవరణ ప్రక్రియను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు.

ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులైన గ్రాడ్యుయేట్లు, వివరాల్లో తప్పులున్న వారు నిర్దిష్ట గడువులో సంబంధిత అధికారులకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను డిసెంబర్ 25లోగా





పరిష్కరించి, అనుబంధ జాబితాలను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హత తేదీ 2026 నవంబర్ 1గా నిర్ణయించగా, ఫారం-18 దరఖాస్తుల స్వీకరణకు నవంబర్ 6 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం అర్హులైన వారు తమ పేర్లను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు వైవి గణేష్ డియార్పో విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి సురేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నుంచి కమ్రుద్దీన్, వైఎస్సార్‌సీపీ నుంచి నాగవెల్లి రజనీకాంత్, టీడీపీ నుంచి కుసుమ శ్యామ్, ఎంబఎం నుంచి ఫయాజుల్లా, బీజేపీ నుంచి హరిశంకర్ సీపీఐ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా బొమ్మ శ్రీనివాస్ ఎన్నిక

- శుభాకాంక్షలు తెలిపిన మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

బోడుప్పల్ సర్కిల్ నవంబర్ 19 (మన మీ వార్త):



మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బొమ్మకు శ్రీనివాస్‌ను మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు, పార్టీ శ్రేణులకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. నూతనంగా చేపట్టిన బాధ్యతలను



సమర్థవంతంగా నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులుగా మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా అభిలషించారు.

ఈ కార్యక్రమం లో బోడుప్పల్ డివిజన్ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్, చెంగిచర్ల డివిజన్ అధ్యక్షులు పోగుల దిలీప్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, లోకేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

మహిళ సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో సముచిత స్థానం కల్పిస్తున్నాం..వొడితల ప్రణవ్..

- గడ్డివాని పల్లి,భోగంపాడు గ్రామాల్లో నూతన్ వివో బిల్డింగ్ లను ప్రారంభించిన ప్రణవ్..

- మహిళల చుట్టే కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..





మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి నవంబర్ 19

మహిళ సంఘాల వారికి,వారి సమావేశాలకు ఇబ్బందులు కలగకుండా వివో బిల్డింగ్ లు చాలా ఉపయోగపడతాయని,ఇందిరమ్మ పుట్టిన రోజు సందర్భంగా గ్రామాల్లో మహిళా సంఘాల భవనాలు ప్రారంభించడం సంతోషంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున ఇల్లందకుంట మండల పరిధిలోని గడ్డివానిపల్లి,భోగంపాడు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన వివో భవనాలను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.అనంతరం మహిళ సంఘాల నాయకురాల్లతో ముచ్చటించారు.కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళల ప్రాధాన్యతగా ఇస్తున్నామని,సంక్షేమంతో పాటు అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,గ్రామ సర్పంచులు,ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,నాయకురాల్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ప్రచారాన్ని విస్తృతం చేయాలి

- డిసెంబర్ 11 నుంచి 22 వరకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026

- వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త నవంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్, నవంబర్ 19: ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహణలో భాగంగా డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న క్రీడా కార్యక్రమాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాదు రంగారెడ్డి జిల్లాల తో పాటు హన్మకొండ,ఖమ్మం, కరీంనగర్,నిజామాబాద్,మహబూబ్ నగర్ జిల్లాలలో నిర్వహించడం జరుగుతుందని, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, క్రీడల పట్ల ఆసక్తిని ప్రోత్సహించేందుకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ క్రీడా కార్యక్రమాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.
క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు.
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, డియార్వో విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి,జిల్లా పౌర సంబంధాల అధికారి ప్రేమలత,
యూత్ అండ్ స్పోర్ట్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు కాంగ్రెస్ శ్రేణుల తరలింపు

- గోమారంలో జెండా ఊపి బస్సును ప్రారంభించిన ఇన్చార్జి రాజిరెడ్డి



గోమారంలో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (19):



సిద్దిపేటలో గురువారం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు శివ్వంపేట మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని గోమారం గ్రామం నుంచి సభకు బయలుదేరిన బస్సులను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, సీనియర్ నాయకులు నవీన్ గుప్తా,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి,సర్పంచ్ హైమావతి ఆంజనేయులు ఉన్నారు.

అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన శంభీపూర్.. అంగరంగ వైభవంగా మహా పడిపూజ!



- వేలాదిగా తరలివచ్చిన అయ్యప్ప స్వాములు.. భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా పూజా మహోత్సవం

- ముఖ్య అతిథులుగా కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు ప్రముఖులు

మీ వార్త / కుత్బుల్లాపూర్:

అయ్యప్ప నామస్మరణతో శంభీపూర్ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఎటుచూసినా అయ్యప్ప స్వాముల సందడి.. మార్మోగిన శరణుఘోషల మధ్య కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని శంభీపూర్‌లో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ



భక్తిభావంతో అంగరంగ వైభవంగా జరిగింది.
మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కన్నె స్వామి తన నివాసంలో నిర్వహించిన ఈ మహా పడిపూజకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ శాసనసభాపతి మధుసూదనాచారి, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, జగదీశ్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ



వివేకానంద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
వేలాదిగా తరలివచ్చిన అయ్యప్ప స్వాముల సమక్షంలో వేద మంత్రోచ్చారణలు, భక్తి గీతాలు, అయ్యప్ప శరణుఘోషలతో పూజా ప్రాంగణం మార్మోగింది. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో మహా పడిపూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అయ్యప్ప స్వాములు, భక్తులు, ప్రజల కోసం ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజల గడప ముంగిటకే విద్యుత్ అధికారులు!

- బజరంగ్ నగర్‌లో 'ప్రజాబాట' - సమస్యలు అడిగి తెలుసుకున్న ఎస్ఈ వెంకన్న, నిరంతరాయ విద్యుత్‌కు హామీ

జవహర్ నగర్ , నవంబర్ 19 (వార్త ప్రతినిధి):

ప్రజల సమస్యలను వారి గడప వద్దకే వెళ్లి తెలుసుకునేందుకు విద్యుత్ శాఖ చేపట్టిన 'ప్రజాబాట' కార్యక్రమం జవహర్ నగర్‌లోని బజరంగ్ నగర్ కాలనీలో గురువారం విజయవంతంగా నిర్వహించారు.
హబ్సిగూడ సర్కిల్, బాలాజీ నగర్ సెక్షన్ పరిధిలోని ఈ కాలనీలో జరిగిన కార్యక్రమానికి హబ్సిగూడ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) శ్రీ పి. వెంకన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన వెంట కీసర ఏడీఈ నందకిషోర్, బాలాజీ నగర్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) హెచ్. సాంబశివరావు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులతో ముఖాముఖి...

ఈ సందర్భంగా ఎస్ఈ పి. వెంకన్న, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి ఇంద్రసేన రావు తో కలిసి స్థానిక విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి



వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లో-వోల్టేజ్ సమస్య, కొత్త కనెక్షన్లు, మీటర్ల సమస్యలు, బిల్లులకు సంబంధించిన సందేహాలపై వినియోగదారులు తమ ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును అధికారులు స్వయంగా నోట్ చేసుకున్నారు.

నాణ్యమైన విద్యుత్‌కు హామీ...

కాలనీలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్ఈ పి.



వెంకన్న వినియోగదారులకు హామీ ఇచ్చారు. వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు.
అధికారులు నేరుగా కాలనీకి వచ్చి సమస్యలు తెలుసుకోవడం పట్ల స్థానికులు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాబాట వంటి కార్యక్రమాలతో ప్రజలకు - అధికారులకు మధ్య దూరం తగ్గుతుందని వారు పేర్కొన్నారు.

ఇందిరా గాంధీ 109వ జయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మొగుళ్ళపల్లి మండల శాఖ

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ

మొగుళ్ళపల్లి(మీవార్తప్రతినిధిమనోజ్)నవంబర్19: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో భారత తొలి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి అలాగే స్వీట్స్ పంపిణీ చేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ.. భారతదేశంలోని మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా పరిపాలన అందించారు అలాగే ఆమె జననం19వ తారీకు 1917 వ సంవత్సరమున ఉత్తరప్రదేశ్ లోని అలహాబాద్ లో జన్మించారు ఇందిరాగాంధీ ని భారతదేశ ప్రజలు ఉక్కు మహిళగా పిలుస్తారు అలాంటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలు ఈ



మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు అలాగే ఈ మండల ప్రజలకు ఇందిరా గాంధీ 1వా9వ జయంతి శుభాకాంక్షలు

తెలియజేశారు ఇందిరాగాంధీ రాజ్యమంటేనే భారతదేశంలోని ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెనుకబడిన ఓసీలలో కూడా ఆమె పేరు చిరస్థాయిగా గుండెల్లో ఉంటది ప్రజలకు ఆమె పేరు మీదనే ఇందిరమ్మ ఇల్లు అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా మరియు ప్రభుత్వ రంగ బ్యాంకులను జాతీయం చేసి ప్రతి పేదవాడికి బ్యాంకు రుణాలు అందే విధంగా చట్టాలను తీసుకువచ్చి రైతులకు రైతు రుణాలు అందించే విధంగా చేసినటువంటి గొప్ప వ్యక్తి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంగపేట పుష్కర ఘాట్ అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలి: ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

- గోదావరి పుష్కర ఘాట్‌ను సందర్శించి ప్రతిపాదిత అభివృద్ధి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన పీఓ

మన మీ వార్త నవంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఏటూరునాగారం, నవంబర్ 19: మంగపేట గోదావరి పుష్కర ఘాట్ వద్ద చేపట్టనున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు.
గురువారం మంగపేట పుష్కర ఘాట్‌ను సందర్శించిన ఆయన, అక్కడ చేపట్టాల్సిన పనులను క్షేత్రస్థాయిలో





పరిశీలించి అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా పుష్కర ఘాట్ వద్ద పాత ట్యాపులు, పంపులు, 25 హెచ్‌పీ మోటార్లు, విద్యుత్ పరికరాలు, పైప్‌లైన్ల తొలగింపు, అవసరమైన కొత్త ఏర్పాట్లు, ఇన్‌ఫిల్ట్రేషన్ బావుల నిర్మాణం, ఇసుక తొలగింపు, బోట్లకు ఆన్‌లైన్ క్లోరినేషన్, ఘాట్ పరిసరాల్లో క్లోరినేషన్ వంటి పనుల వివరాలను పరిశీలించారు.
అలాగే మహిళల కోసం తాత్కాలిక దుస్తులు మార్చుకునే గదుల ఏర్పాటు, నది ఎగువ, దిగువ ప్రాంతాల్లో చెక్క బారికేడ్లు, ఐరన్ మెష్ బారికేడ్ల ఏర్పాటు, గోదావరి నదిపై క్రాస్ బండ్ నిర్మాణం వంటి పనులను పరిశీలించి, వాటి అమలు ప్రణాళికపై సంబంధిత అధికారులతో చర్చించారు.
పుష్కర ఘాట్‌కు వచ్చే భక్తులు, సందర్శకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పీఓ సూచించారు. తాగునీరు, పరిశుభ్రత, క్లోరినేషన్, బారికేడ్లు, మహిళలకు అవసరమైన సౌకర్యాల ఏర్పాట్లలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు.
పుష్కర ఘాట్ అభివృద్ధి పనులు ప్రజలకు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు.

ఏం కొనేటట్లు లేదు.. ఏం తినేటట్లు లేదు నాగులో నాగన్న!



- నెల సరుకులు.. వారానికే సరి!
- నిత్యావసర వస్తువుల ధరలకు రెక్కలు..
- సామాన్యుడి బతుకు భారం!
- పెరుగుతున్న పప్పులు ఉప్పులు కూరగాయలు కోడి గుడ్డు కోడి మాంసం సబ్బులు సర్ఫ్ లు, నూనెల ధరలు..
- కుదేలవుతున్న కుటుంబ బడ్జెట్లు!
- చాలీచాలని ఆదాయాలు.. పెరిగిపోతున్న అప్పులు..
- పేద, మధ్యతరగతి ప్రజలపై ధరల పిడుగు!

మన మీ వార్త నవంబర్ 19 స్టేట్ కో ఆర్డినేటర్ హైదరాబాదు

తెలంగాణ రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారుతోంది.

ఒకవైపు కుటుంబ ఆదాయాలు పెరగకపోగా, అన్ని రకాల బియ్యం మరో వైపు పప్పులు, ఉప్పులు నూనెలు, ఒంటి సబ్బులు, డిటర్జెంట్ లు, కూరగాయలు, పండ్లు, కోడి గుడ్డు, కోడి మాంసం, మటన్, తదితర నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. నెలవారీ జీతాలు, నిత్య కూలి డబ్బులతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న పేద, మధ్య తరగతి ప్రజలకు ఇంటి ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. నెలకు సరిపడా సరుకులు కొనుగోలు చేసినా వారం, రోజులకే అయిపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో మిగిలిన రోజులు ఎలా గడపాలో తెలియక సామాన్య కుటుంబాలు సతమతమవుతున్నాయి.

మార్కెట్లో మండుతున్న ధరలు!

ప్రస్తుతం మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరుతున్నాయనే ఆందోళన వినిపిస్తోంది. ముఖ్యంగా వంటింట్లో ప్రతిరోజూ అవసరమయ్యే పప్పులు, వంట నూనెల ధరలు కుటుంబ బడ్జెట్ ను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.

ప్రస్తుతం వినియోగదారులు చెబుతున్న మార్కెట్ ధరల ప్రకారం..

కందిపప్పు కిలో రూ.180
మినపప్పు కిలో రూ.150
పెసరపప్పు కిలో రూ.130
శనగపప్పు కిలో రూ.120
పామాయిల్ లీటరు రూ.160,సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటరు రూ.185 సర్ఫ్, డిటర్జెంట్ పౌడర్లు రూ.80 నుంచి రూ.150 వరకు వివిధ రకాల ఒంటి సబ్బులు రూ.40



నుంచి రూ.75 వరకు ఉప్పు ప్యాకెట్లు రూ.15 నుంచి రూ.40 వరకు ఇలా ఒక్కో వస్తువు ధర పెరుగుతుండటంతో నెలవారీ సరుకుల బిల్లు భారీగా పెరిగిపోతోంది. ఇవి ప్రాంతం, బ్రాండ్, ప్యాకెట్ పరిమాణాన్ని బట్టి మారే మార్కెట్ ధరలు కావడంతో అధికార యంత్రాంగం వాస్తవ ధరల పరిస్థితిని పరిశీలించాల్సిన అవసరం ఉంది.

ఎల్‌నినో ప్రభావమా.. సరఫరా సమస్యలా?

వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే పరిస్థితులపై రైతులు, వినియోగదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడులు తగ్గడం, ఉత్పత్తి వ్యయాలు పెరగడం, రవాణా ఖర్చులు, నిల్వలు, సరఫరా వ్యవస్థలో సమస్యలు వంటి అంశాలు ఆహార వస్తువుల ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

అయితే ప్రతి వస్తువు ధర పెరుగుదలకు ఎల్‌నినో ఒక్కటే కారణమని చెప్పలేం. మార్కెట్లో ధరల పెరుగుదలకు అసలు కారణాలను సంబంధిత శాఖలు విశ్లేషించి ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

ఆదాయం అంతంత మాత్రమే.. ఖర్చులు మాత్రం కొండంత!

ఒక సాధారణ కుటుంబంలో భర్త, భార్య, పిల్లలు ఉంటే వారి రోజువారీ అవసరాలు తీర్చడానికి కనీసం కొంత మొత్తం అవసరం. అద్దె, విద్యుత్ బిల్లులు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, ప్రయాణ ఖర్చులు, ఇంటి సరుకులు ఇలా ప్రతి నెలా తప్పనిసరిగా చెల్లించాల్సిన ఖర్చులు పెరిగిపోతున్నాయి.

కానీ చిరుద్యోగులు, రోజువారీ కూలీలు, చిన్న వ్యాపారులు, ప్రైవేటు ఉద్యోగుల ఆదాయాలు మాత్రం అదే స్థాయిలో ఉండటంతో కుటుంబాలను పోషించడం కష్టతరంగా మారుతోంది.

గతంలో నెలకు ఒకసారి కిరాణా దుకాణానికి వెళ్లి సరుకులన్నీ కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం ధరల పెరుగుదల కారణంగా ఉన్న డబ్బుతో కొద్దిపాటి సరుకులే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. నెలకు సరిపడా కొనాల్సిన సరుకులు వారం రోజులకే పరిమితమవుతున్నాయనే ఆవేదన వినిపిస్తోంది.

అప్పుల ఊబిలో సామాన్య కుటుంబాలు!

నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండటంతో కుటుంబ ఆదాయం కంటే ఖర్చులే ఎక్కువవుతున్నాయి. నెలవారీ జీతం వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇంటి అవసరాలకు ఖర్చయిపోతోంది. మిగిలిన రోజులు గడపడానికి కొందరు తెలిసిన వారి దగ్గర ప్రైవేటు ఫైనాన్స్ నెల నెలా చిట్టీ లు మరికొందరు ఆదాయానికి మించి అప్పులు చేస్తుండగా, మరికొందరు కిరాణా



దుకాణాల్లో బాకీలు పెట్టి సరుకులు తీసుకెళ్తున్నారు. ఇలా చిన్నచిన్న అప్పులు క్రమంగా పెద్ద భారంగా మారుతున్నాయి. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలు మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి.

ఒకవైపు పిల్లల చదువులు, మరోవైపు కుటుంబ పోషణ, ఇంకోవైపు పెరుగుతున్న ధరలు.. ఈ మూడింటి మధ్య సామాన్య కుటుంబాలు నలిగిపోతున్నాయి.

అధికారులు నిద్ర మేల్కొనరా?

నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ, మార్కెట్ పరిస్థితుల పర్యవేక్షణ విషయంలో సంబంధిత అధికారులు మరింత చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

ముఖ్యంగా పౌరసరఫరాల శాఖ, తూనికలు కొలతల శాఖ, సంబంధిత మార్కెటింగ్ అధికారులు మార్కెట్లో వస్తువుల ధరలు, నిల్వలు, సరఫరా పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలి. కృత్రిమ కొరత సృష్టించడం, అక్రమ నిల్వలు, తూకాల్లో మోసాలు, ప్యాకేజీ వస్తువులపై ముద్రించిన గరిష్ఠ చిల్లర ధర (వీఆర్) కంటే అధికంగా వసూలు చేయడం వంటి ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలి.

అదే సమయంలో ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండేలా సబ్సిడీ సరుకుల సరఫరాను పటిష్టం చేయడంతో పాటు, రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి.

ప్రభుత్వానికి సామాన్యుడి ప్రశ్న!

ప్రజల ఆదాయాలు పెరగకపోయినా నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం ఎందుకు పెరుగుతున్నాయి? పేద, మధ్యతరగతి కుటుంబాల జీవన వ్యయాన్ని తగ్గించడానికి ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నాయి? మార్కెట్లో ధరల నియంత్రణకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ లేదా?

ఒకప్పుడు నెల జీతంతో కుటుంబాన్ని గౌరవంగా పోషించుకునే పరిస్థితి ఉండేది. నేడు అదే జీతంతో నెలంతా గడపడం గగనమవుతోంది. పప్పులు కొనాలంటే నూనెను తగ్గించాలి.. నూనె కొనాలంటే ఇతర సరుకులను వాయిదా వేయాలి.. పిల్లల అవసరాలు తీర్చాలంటే ఇంటి ఖర్చుల్లో కోత పెట్టాలి. ఇదీ నేటి సామాన్య కుటుంబాల దీనస్థితి.

ప్రభుత్వాలు, సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టకపోతే పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

నెల సరుకులు వారానికే సరి.. మిగిలిన మూడు వారాలు అప్పులతోనే గడపాలా? ఇదేనా సామాన్యుడికి అందుతున్న అభివృద్ధి ఫలితం?

కొత్త పింఛన్లతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రజా ప్రభుత్వం!

-నూతన పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ





శివ్వంపేట్ మీ వార్త ప్రతినిధి నవంబర్ (19):

శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లకు సంబంధించిన మంజూరు పత్రాలను గ్రామ ప్రజలకు శివ్వంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ శ్రీ చింతల వెంకట్రాంరెడ్డి గారు మరియు గ్రామ సర్పంచ్ శ్రీమతి చింతల విజయ వెంకట్రాంరెడ్డి గారి చేతుల మీదుగా ఘనంగా పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి గారు మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

నూతన పింఛన్లు మంజూరు చేసి పేదలు,వృద్ధులు, వికలాంగులు మరియు అర్హులైన లబ్ధిదారులకు అండగా నిలుస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి,జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకట్ స్వామి గారికి,నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి గారికి కొంతాన్‌పల్లి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధిక గారు,గ్రామ ఉపసర్పంచ్ బొల్లారం కుమార్,వార్డు సభ్యులు ఉప్పరి సంతోష్ కుమార్, గుండు వేణు,చింతల లక్ష్మారెడ్డి,లక్ష్మణ్ చారి, శ్రీశైలం,మురళి,రవి, నూతన పింఛన్ లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైస్ మిల్ నుంచి వెలువడుతున్న ఉంక పొట్టుతో ఇబ్బందులు

- ఇళ్లలోకి చేరుతున్న పొట్టు..
- అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయంటూ గ్రామస్తుల ఆందోళన



శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (19):

రైస్ మిల్ నుంచి వెలువడుతున్న ఉంక పొట్టు చుట్టుపక్కల ఇళ్లలోకి చేరుతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై రైస్ మిల్ యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ,వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రమైన శివ్వంపేటలోని గోదాం రైస్ మిల్ ఎదుట గ్రామస్తులు ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొడకంచి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రైస్ మిల్ నిర్వహిస్తున్న సమయంలో పెద్దఎత్తున ఉంక పొట్టు గాలిలోకి వెలువడి సమీపంలోని ఇళ్లలోకి చేరుతోందని తెలిపారు. దీంతో ఇంటి ఆవరణలో పొట్టు పేరుకుపోవడంతో పాటు,ఇళ్లలో కూర్చునే పరిస్థితి కూడా లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.నిత్యం ఇదే సమస్య ఎదురవుతుండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.గాలికి పొట్టు ఎగిరి ఇళ్లలోకి చేరుతుండటంతో పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని తెలిపారు.రైస్ మిల్లును పరిశీలించి అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొంతంపల్లి రమేష్ గౌడ్,పోచయ్య, అంజయ్య పలువురు గ్రామస్తులున్నారు.

భిన్నమైన శనీశ్వరుడి విగ్రహానికే పూజలు.. పట్టించుకోని దేవాదాయ శాఖ అధికారులు

-ఏళ్లు గడుస్తున్నా మారని పరిస్థితి

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (19):





శివ్వంపేట మండల పరిధిలోని చాకరిమెట్ల ఆంజనేయ స్వామి దేవస్థానంలోని నవగ్రహ ఆలయంలో శనీశ్వరుడి విగ్రహం చేతులు విరిగి భిన్నమై ఏళ్లు గడుస్తున్నా పరిస్థితిలో మార్పు రావడం లేదు.దెబ్బతిన్న విగ్రహం స్థానంలో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసి పునఃప్రతిష్ఠ చేయకపోవడంతో భక్తులు ఇప్పటికీ అదే భిన్నమైన విగ్రహానికి పూజలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది.సాధారణంగా ఆగమ సంప్రదాయాల ప్రకారం భిన్నమైన విగ్రహాలకు పూజలు నిర్వహించకూడదనే నమ్మకం భక్తుల్లో ఉంది. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకపోవడంతో భక్తులు ఆ విగ్రహానికే పూజలు చేస్తున్నారు. ఎంతో ప్రాచుర్యం పొందిన చాకరిమెట్ల పుణ్యక్షేత్రంలో ఇలాంటి పరిస్థితి నెలకొనడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి సమస్య కొనసాగుతున్నా సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొత్త ఆలయ నిర్మాణం ఉద్దేశంతోనే..ఈ విషయమై దేవస్థానం ఈఓ శ్రీనివాస్‌ను వివరణ కోరగా, భిన్నమైన విగ్రహానికి బలం ఉండేలా యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో నూతనంగా నవగ్రహ ఆలయాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో ప్రస్తుతం ఉన్న భిన్నమైన విగ్రహాన్ని తొలగించడం లేదని వివరించారు. అయితే కొత్త ఆలయ నిర్మాణం ఎప్పుడు చేపడతారనే దానిపై స్పష్టత లేకపోవడంతో భక్తుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు స్పందించి నవగ్రహ ఆలయ నిర్మాణం లేదా శాస్త్రోక్తంగా నూతన విగ్రహ ప్రతిష్ఠాపనకు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

టేకుమట్ల మండలంలో బీఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ నాయకులు భారీ చేరికలు

టేకుమట్ల నవంబర్ 19 (మన మీ వార్త)

కేటీఆర్ సమక్షంలో, మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) సమక్షంలో, భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డి నాయకత్వంలో టేకుమట్ల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.టేకుమట్ల మండలానికి చెందిన మాజీ ఎస్సారెస్పీ చైర్మన్ ఆకుల రవీందర్ , అంకుశాపూర్ మాజీ సర్పంచ్ పండుగ శ్రీనివాస్ తమ అనుచరులతో కలిసి సుమారు 40 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలందరికీ గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా రూ.2,000 ఉన్న ఆసరా పెన్షన్‌ను రూ.4,000కు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. నేటికీ అర్హులైన పెన్షన్‌దారులకు గతంలో కేసీఆర్ ప్రభుత్వం అందించిన రూ.2,000 పెన్షన్ మాత్రమే అందుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.4,000 పెన్షన్ అమలు చేయలేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ప్రజలకు చేసిన మోసాలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతారని కేటీఆర్ తెలిపారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా గట్టి ఎదురుదెబ్బ తప్పదని, ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కని పరిస్థితి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని ఆదరిస్తారని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవిగౌడ్,మాజీ





ఎంపీపీ రెడ్డి మల్లా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ముఖ్య నాయకులు బండెల నరేష్, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, పోతనవేని ఐలయ్య, మారం లింగారెడ్డి, దుబ్బాల మాజీ సర్పంచ్ బిల్లకంటి ఉమేందర్ రావు,గువ్వాడి లక్ష్మణ్,ఆరపల్లి మాజీ సర్పంచ్ గజ్జి రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్ చిట్యాల దొడ్ల కోటేశ్వర్,అనవేన. రమేష్ , యువ నాయకులు చెలకాని రాకేష్, నానవేణి కుమార్, శాస్త్రాల రాజు, ఆకునూరి సురేందర్, సర్పంచులు మాట్ల శ్రీనివాస్, మేకల రాజు, పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టేకుమట్ల మండలంలో ఫేక్ పెన్షన్‌దారులను ఏరివేయాలి

- అర్హులైన పేదలకు న్యాయం చేయాలి -- ఎమ్మార్పీఎస్ నాయకులు రాంచందర్ మాదిగ, మచ్చ శ్రీకాంత్ మాదిగ డిమాండ్

టేకుమట్ల నవంబర్ 19 (మన మీ వార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో అర్హత లేకుండా ఆసరా పెన్షన్లు పొందుతున్న అనర్హులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాంచందర్ మాదిగ, టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనర్హులుగా ఉండి ఫేక్ పెన్షన్లు పొందుతున్న వారిని గుర్తించి తొలగించాలని చెబుతున్నప్పటికీ, టేకుమట్ల మండలంలో మాత్రం సంబంధిత అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో అర్హత లేని కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని, వాటిపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.ప్రభుత్వం పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పెన్షన్లు అందిస్తోందని, అయితే అనర్హులు కూడా పెన్షన్లు పొందడం వల్ల ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడటమే కాకుండా నిజమైన అర్హులకు అన్యాయం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాల్లో పెన్షన్ లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పెన్షన్లు పొందుతున్న వారిని గుర్తించాలని డిమాండ్ చేశారు. విచారణలో అనర్హులుగా తేలిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అర్హులైన పేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెన్షన్లు అందేలా చూడాలని అధికారులను కోరారు.

బాలల పరిరక్షణ భద్రత వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు





టేకుమట్ల నవంబర్ 19 (మన మీ వార్త)

టేకుమట్ల మండల మహిళా సమైక్య కార్యాలయంలో షేర్ ఎన్జీవో -- జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో వందరోజుల ప్రచారంలో భాగంగా గ్రామ మహిళా అధ్యక్షులతో బాలల పరిరక్షణ, బాలల భద్రత, బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల సోషల్ మొబిలైజర్ బోయిని శ్రీజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీఎం మంజుల, మండల అధ్యక్షురాలు దువ్వాడ రజిత, సీసీ ఉమా దేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బోయిని శ్రీజ మాట్లాడుతూ.. బాలల హక్కులు, భద్రతను కాపాడటంతో పాటు బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య కార్యదర్శి సంధ్య, కోశాధికారి రాణి, అకౌంటెంట్ స్వాతి, 25 గ్రామాల మహిళా అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజాభివృద్ధి సాధ్యం

- విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీలు దోహదం.



మీ వార్త నవంబర్ 19 జిల్లా ప్రతినిధి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి..

సూర్యాపేట: చదువుతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు వివిధ సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించడంతో పాటు విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్లు గుణగంటి హేమ సతీష్, కొనతం రాజేష్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్పర్సన్ ఇరిగి కోటేశ్వరి, తోట శ్యాం ప్రసాద్, గ్రంథాలయ కార్యదర్శి రామచంద్రనాయక్, రంగారావు, గ్రంథాలయ సిబ్బంది నిర్మల, సృజన, భవాని, లక్ష్మమ్మ, ఉమా జి జే ఎమ్ స్కూల్ విద్యార్థినిలు, నెంబర్ టు స్కూల్ విద్యార్థినిలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన పబ్లిక్ టాయిలెట్ ల ప్రారంభం



మీ వార్త నవంబర్ 19సూర్యాపేట జిల్లా ప్రతిని

సూర్యాపేట జిల్లా కేంద్రం వరల్డ్ టాయిలెట్స్ డే సందర్భంగా గురువారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో 6 లక్షల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మాణం చేసిన టాయిలెట్స్ ను సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన పరిశుభ్రమైన వాతావరణంలో జీవించాలనే ఉద్దేశంతోనే సూర్యాపేట మున్సిపాలిటీలో నూతనంగా నాలుగు పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ పథకం కింద సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కార్యాలయంలో ఆరు లక్షల వ్యయంతో పాటు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వాణిజ్య భవన్, నూతన వ్యవసాయ మార్కెట్ లో ఒక్కోకటి ఏడున్నర లక్షల వ్యయంతో మూడు చోట్ల నూతనంగా పబ్లిక్ టాయిలెట్ ల నిర్మాణం చేశామని అన్నారు. పనిచేసే చోట, జనసమ్మర్ద ప్రాంతాల్లో బహిరంగ మలమూత్ర విసర్జన నివారించాలనే ఉద్దేశంతోనే , మహిళలకు ఎటువంటి ఇబ్బందులు వుండకూడదని ఈ టాయిలెట్స్ నిర్మాణం చేశామని, గతంలో ఉన్న 18 పబ్లిక్ టాయిలెట్స్ కు అదనంగా పట్టణం లో నాలుగు చోట్ల నిర్మాణం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీవుల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, స్థానిక కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డి, కౌన్సిలర్లు గండూరి రమేష్, గుణగంటి హేమ, మున్సిపల్ ఈఈ కిరణ్ , డి ఇ ప్రణయ్ రెడ్డి, ఏఈ తిరుమలయ్య, ఆరో జ్ఞానేశ్వరి , జూనియర్ అసిస్టెంట్లు యాదగిరి ఎస్ఎస్ఆర్ ప్రసాద్, రంజిత్, ఎస్ డి సమి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

.టేకుమట్లలో ఘనంగా ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలు





టేకుమట్ల నవంబర్ 19 (మన మీ వార్త)

టేకుమట్ల మండల కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు గంద్ర సత్యనారాయణ రావు విచ్చేసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తల సమక్షంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..భారతదేశ చరిత్రలో ఇందిరాగాంధీకి ప్రత్యేకమైన స్థానం ఉందని, దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఆమె ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. పేదలు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేపట్టిన కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని అన్నారు.దేశ రాజకీయాల్లో మహిళల నాయకత్వానికి ఇందిరాగాంధీ ఒక గుర్తింపును తీసుకొచ్చారని, ధైర్యం,నాయకత్వ లక్షణాలు, దేశం పట్ల అంకితభావంతో ఆమె సాగించిన ప్రస్థానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆమెకు ఘన నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా మరియు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల మండలంలో అంగన్వాడీ భవనాల ప్రారంభోత్సవాలు

- చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు





టేకుమట్ల నవంబర్ 19 మన మీ వార్త)

భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గంద్ర సత్యనారాయణ రావు టేకుమట్ల మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాలను ప్రారంభించారు.ఈ పర్యటనలో భాగంగా సుబ్బక్కపల్లి, పంగిడిపల్లి, రాఘవరెడ్డిపేట గ్రామాల్లో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సుబ్బక్కపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఎమ్మెల్యే స్వయంగా అక్షరాభ్యాసం చేయించి, వారి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి వారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో కీలకమని, పిల్లలకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి సేవలను మెరుగైన వాతావరణంలో అందించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.నూతన అంగన్వాడీ భవనాల ప్రారంభంతో ఆయా గ్రామాల్లోని చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు మెరుగైన సేవలు చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, విద్యాభివృద్ధికి దోహదపడనున్నాయి.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి మరియు టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా మరియు మండల నాయకులు మాజీ ప్రజాప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు ఉప సర్పంచ్లు గ్రామ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేయూత పెన్షన్లతో ఆసరా

మీ వార్త నవంబర్ 19 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రం అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్లు అందిస్తామని ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అధ్యక్షతన ఇందిరమ్మ జయంతి సందర్భంగా చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరయ్యారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పెన్షన్లు అందక అనేక మంది ఇబ్బందులు పడ్డారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా లక్షలాది మందికి పెన్షన్లు మంజూరు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. సూర్యాపేటలో 2,100 చేయూత పెన్షన్లు మంజూరయ్యాయని, అర్హులైన లబ్ధిదారులందరికీ మంజూరు పత్రాలు అందజేస్తామని తెలిపారు.50 ఏళ్ల దాటిన అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఇందులో మధ్యవర్తుల ప్రమేయం ఉండదని స్పష్టం చేశారు. అర్హత ఉన్నవారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. అక్టోబర్ 31న ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని కూడా గుర్తు చేశారు. ఎలాంటి ఎన్నికలు వచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అంగిరేకుల నాగార్జున, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



12 గంటల్లోనే కిడ్నాప్ కేసును ఛేదించిన అమీన్‌పూర్ పోలీసులు!

- ఐదు ప్రత్యేక బృందాలతో విస్తృత గాలింపు.. రెండున్నరేళ్ల చిన్నారి అక్షిత సురక్షితంగా రక్షణ

- మెదక్ జిల్లా నర్సిఖేడ్ గ్రామంలో నిందితురాలి అరెస్ట్.. పోలీసుల సమన్వయంతో విజయవంతమైన ఆపరేషన్

పటాన్‌చెరు, నవంబర్ 19, మీ వార్త ప్రతినిధి:

అమీన్‌పూర్‌లో రెండున్నరేళ్ల చిన్నారి కిడ్నాప్ కేసును పోలీసులు కేవలం 12 గంటల్లోనే ఛేదించారు. అపహరణకు గురైన చిన్నారి అక్షితను సురక్షితంగా రక్షించి, ఈ ఘటనకు పాల్పడిన మహిళను మెదక్ జిల్లా నర్సిఖేడ్ గ్రామంలో అరెస్ట్ చేశారు. ఐదు ప్రత్యేక బృందాలతో విస్తృతంగా గాలింపు చేపట్టి, వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బంది సమన్వయంతో పోలీసులు ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమీన్‌పూర్‌లో నివాసముంటున్న ఎరుకల సరిత ఈ నెల 18వ తేదీన సమీపంలోని టిఫిన్ సెంటర్‌కు పనికి వెళ్లింది. ఈ క్రమంలో మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఇంటి వద్ద ఉన్న ఆమె రెండున్నరేళ్ల కుమార్తె అక్షిత కనిపించకుండా పోయింది. దీంతో ఆందోళనకు గురైన సరిత వెంటనే అమీన్‌పూర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు అమీన్‌పూర్, చందానగర్, పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ల సిబ్బందితో పాటు ఎస్ఓటీ బృందాలను రంగంలోకి దించారు. మొత్తం 25 మంది పోలీసులతో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. అందుబాటులో ఉన్న ఆధారాలతో పాటు సీసీ కెమెరాల దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించగా, ఓ మహిళ చిన్నారిని తీసుకెళ్లినట్లు గుర్తించారు. తదుపరి దర్యాప్తులో నిందితురాలు మెదక్ జిల్లాకు చెందిన మహిళగా గుర్తించారు.మెదక్ టౌన్ పోలీసుల సహకారంతో నర్సిఖేడ్ గ్రామంలో గాలింపు చేపట్టి గంగామణి (44) అనే మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద ఉన్న చిన్నారి అక్షితను పోలీసులు సురక్షితంగా రక్షించి అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు.కేవలం 12 గంటల్లోనే కిడ్నాప్ కేసును ఛేదించి, చిన్నారిని క్షేమంగా తల్లి ఒడికి చేర్చడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులను, సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు. వేగవంతమైన దర్యాప్తు, సమన్వయంతో చిన్నారిని సురక్షితంగా రక్షించడం స్థానికంగా హర్షం వ్యక్తం చేసింది.



రేషన్ కార్డు లేకపోయినా జీవిత బీమా

-మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. అనంతరం సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని ప్రయత్నించారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గ ప్రజలు కోరిన నాయకుడికే కాంగ్రెస్ టికెట్ ఇస్తానని సీఎం ప్రకటించారు. ఆ అభ్యర్థిని గెలిపించే బాధ్యత ప్రజలదేనని అన్నారు. సిద్దిపేటలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధిస్తే నియోజకవర్గానికి మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారు.

కుటుంబాల ఆస్తులపై ప్రశ్నలు

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కుటుంబాల ఆస్తులపై రేవంత్‌రెడ్డి ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేసిన అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే, ఉద్యమ నాయకుల కుటుంబాలు మాత్రం వేల కోట్ల ఆస్తులు ఎలా సంపాదించాయని ప్రశ్నించారు. రంగనాయకసాగర్ సమీపంలో హరీశ్‌రావుకు, జన్వాడలో కేటీఆర్‌కు, కొండపోచమ్మ సమీపంలో కేసీఆర్‌కు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయని నిలదీశారు. సోలిపేట రామలింగారెడ్డి కుటుంబ ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, ఆ కుటుంబానికి కనీసం సొంత కారు కూడా లేదని సీఎం పేర్కొన్నారు. మరోవైపు హరీశ్‌రావు కుటుంబానికి వేల కోట్ల ఆస్తులు ఎలా సమకూరాయని ప్రశ్నించారు. ఈ అంశాలపై ప్రజలు ఆలోచించాలని కోరారు.

ఉద్యమకారుల కుటుంబాలకు అన్యాయం జరిగిందని విమర్శ

తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి తల్లికి బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తగిన గుర్తింపు, పదవి ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ తన కుమారుడు, కుమార్తె, అల్లుడు, బంధువులకు పదవులు కల్పించుకున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అనేక కుటుంబాలు అప్పులపాలయ్యాయని, ఉద్యమ ఫలాలు కొందరి కుటుంబాలకే దక్కాయని వ్యాఖ్యానించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో పన్నుల రూపంలో ప్రజల నుంచి రూ.20 లక్షల కోట్లు వచ్చాయని, ప్రాజెక్టుల పేరుతో



మరో రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారని సీఎం ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో అవకతవకలు జరిగాయన్న కారణంతోనే 2018లో రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత హరీశ్‌రావుకు మంత్రి పదవి ఇవ్వలేదని వ్యాఖ్యానించారు.

కృష్ణా జలాల విషయంలో కేసీఆర్‌పై ఆరోపణలు

తనకు తెలుగుదేశం పార్టీతో ఎప్పుడో సంబంధాలు తెగిపోయాయని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తనను ముఖ్యమంత్రిని చేసిన ప్రజలకు, తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసే ప్రసక్తే లేదన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని అంగీకరిస్తూ సంతకం చేసింది కేసీఆర్, హరీశ్‌రావులేనని ఆరోపించారు. అప్పటి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రగతిభవన్‌కు ఆహ్వానించి విందు ఇచ్చారని, రాయలసీమ ప్రాజెక్టు నిర్మాణానికి కేసీఆర్ సహకరించారని విమర్శించారు. కమీషన్ల కోసమే ఆ ప్రాజెక్టుకు మద్దతిచ్చారని ఆరోపించారు. ఏపీ పర్యటనలో రోజా ఇంటికి వెళ్లి రొయ్యల పులుసు తిన్నారని, రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని చెప్పారని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపైనా విమర్శలు

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో హరీశ్‌రావు కీలక పాత్ర పోషించారని, నిర్మాణం పూర్తయిన కొద్ది కాలానికే ప్రాజెక్టులోని కీలక నిర్మాణాలు దెబ్బతిన్నాయని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మూడేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందంటూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్మాణాలపై ఆరోపణలు చేశారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాలు, గత ప్రభుత్వ పాలనలోని అంశాలపై విమర్శలతో సీఎం ప్రసంగం సాగింది. 2029 ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

బాలల రక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు

హైదరాబాద్: మానవ అక్రమ రవాణా బాధితుల సంరక్షణ, రక్షణ, పునరావాసం విషయంలో తెలంగాణ హైకోర్టు కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. బాధితులను, నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను ఒకే వసతి కేంద్రంలో ఉంచరాదని స్పష్టం చేసింది. బాధితుల హక్కులకు భంగం కలగకుండా, చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరిస్తూ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ శాఖలు, పోలీసు విభాగాలు, న్యాయ సేవాధికార సంస్థలకు సూచించింది. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ప్రజ్వల దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి. శామ్ కోషి, జస్టిస్ నర్సింగ్‌రావు నందికొండతో కూడిన ధర్మాసనం ఈ మార్గదర్శకాలు జారీ చేసింది. మొత్తం 11 అంశాల్లో బాధితుల గుర్తింపు, రక్షణ, పునరావాసం, న్యాయసాయం, నిరోధక చర్యలు, పర్యవేక్షణకు సంబంధించిన సూచనలు చేసింది.

బాధితులు, నిందితులకు వేర్వేరు కేంద్రాలు

మానవ అక్రమ రవాణా బాధితుల కోసం ఏర్పాటు చేసిన రక్షణ గృహాలను నిందితులు లేదా నిర్వాహకులను నిర్బంధించే కేంద్రాలుగా ఉపయోగించరాదని హైకోర్టు స్పష్టం చేసింది. బాధితులు, నిర్వాహకులు, నేరాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు వేర్వేరు వసతి, పునరావాస ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. ప్రత్యేక కరెక్షనల్ ఇన్‌స్టిట్యూషన్లు, చట్టబద్ధ నిర్బంధ కేంద్రాల ఏర్పాటుకు సంబంధిత ప్రభుత్వ శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించింది. కొత్త కేంద్రాలు అందుబాటులోకి వచ్చే వరకు ప్రస్తుతం ఉన్న చట్టబద్ధ సదుపాయాల్లో తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలంది. న్యాయస్థానం అనుమతి, చట్టబద్ధ ప్రక్రియ లేకుండా ఎవరినీ నిర్బంధించరాదని స్పష్టం చేసింది. గతంలో ఎఫ్ఐఆర్ నమోదైందనే కారణంతో మాత్రమే ఒకరిని నిర్బంధించడం లేదా రక్షణ గృహంలో ఉంచడం సరికాదని పేర్కొంది.

పోలీసులకు ప్రత్యేక మార్గదర్శకాలు

గత ఫిబ్రవరిలో జారీ చేసిన సమగ్ర ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ను డీజీపీ, మహిళా భద్రతా విభాగం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ల ద్వారా అమలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. దాడులు నిర్వహించడానికి ముందే పక్కా ప్రణాళిక రూపొందించి, అనుమానిత నిర్వాహకులు, రిక్రూటర్లు, రవాణాదారులు, దోపిడీకి పాల్పడుతున్నవారిని గుర్తించాలని సూచించింది. రక్షించిన ప్రతి వ్యక్తి పరిస్థితిని విడివిడిగా అంచనా వేయాలని పేర్కొంది. బలవంతం, మోసం, అప్పుల బానిసత్వం, స్వేచ్ఛగా సంచరించే అవకాశం లేకపోవడం, వ్యక్తిగత పత్రాలను స్వాధీనం చేసుకోవడం వంటి అంశాలను పరిశీలించాలని తెలిపింది. దాడుల సమయంలో బాధితులను అనుమానిత నిర్వాహకులు, వారిపై నియంత్రణ కలిగిన వ్యక్తుల నుంచి వేరు చేయాలని ఆదేశించింది.

బాధితులను బెదిరించడం, ప్రభావితం చేయడం, సాక్ష్యాలను తారుమారు చేయడం వంటి చర్యలను అడ్డుకోవాలని సూచించింది. బాధితులకు తక్షణ వైద్య చికిత్స, మానసిక ప్రథమ చికిత్స అందించాలని, పత్రాలు, ఎలక్ట్రానిక్ ఆధారాలను చట్టప్రకారం భద్రపరచాలని పేర్కొంది.

అక్రమ కార్యకలాపాల నివారణకు చర్యలు

అక్రమ రవాణా, వ్యభిచార గృహాల నిర్వహణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు భవనాలను ఉపయోగించకుండా యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకునేలా డీజీపీ సూచనలు, ప్రజా అవగాహన ప్రకటనలు జారీ చేయాలని హైకోర్టు తెలిపింది. అయితే అద్దెకు వచ్చే వ్యక్తుల లింగం, వృత్తి, సామాజిక నేపథ్యం ఆధారంగా వివక్ష చూపరాదని స్పష్టం చేసింది. అక్రమ రవాణా, వ్యభిచార గృహాల నిర్వహణకు సంబంధించిన ధ్రువీకరించిన సమాచారాన్ని సంబంధిత పోలీసు విభాగాల మధ్య చట్టబద్ధంగా పంచుకునే వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. కేవలం ఆరోపణల



ఆధారంగా ఎవరినీ దోషిగా పరిగణించరాదని పేర్కొంది.

రక్షణ గృహాల వివరాలతో జిల్లా వారీ జాబితా

చట్టబద్ధంగా గుర్తింపు పొందిన రక్షణ గృహాలు, ఇతర సదుపాయాల వివరాలతో జిల్లా వారీగా జాబితా నిర్వహించాలని స్వచ్ఛంద సంస్థలు, సంబంధిత అధికారులకు సూచించింది. ఆయా కేంద్రాల సామర్థ్యం, ప్రత్యేక సేవలు, సంప్రదింపు అధికారుల వివరాలను అందులో నమోదు చేయాలని పేర్కొంది. ఎవరినైనా రక్షణ గృహానికి పంపే ముందు అక్కడ ఖాళీలు, భద్రతా పరిస్థితులపై సంబంధిత సంస్థతో సాధ్యమైనంతవరకు సంప్రదించాలని తెలిపింది. సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న స్వచ్ఛంద సంస్థలను కేవలం ఆ కారణంతో నిర్బంధ కేంద్రాలుగా పరిగణించరాదని స్పష్టం చేసింది.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థలకు బాధ్యతలు

హైకోర్టు ఉత్తర్వులను అన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థలకు పంపించాలని తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థను ఆదేశించింది. సమన్వయం కోసం నోడల్ అధికారిని నియమించాలని సూచించింది. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు, మహిళా--శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, విద్యాశాఖలు, గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థలతో జిల్లా స్థాయిలో సమన్వయ వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపింది. బాధితులకు ఉచిత న్యాయసాయం, న్యాయవాదుల సేవలు, పరిహారం, పునరావాసం అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. బలవంతపు శ్రమ, లైంగిక దోపిడీ, బాలల అక్రమ రవాణా, సైబర్ మోసాలు, సురక్షిత వలసలు, ఫిర్యాదు విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించింది.

విద్యాసంస్థల్లో ప్రతి సెమిస్టర్‌లో అవగాహన కార్యక్రమం

పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ప్రతి విద్యా సెమిస్టర్‌లో కనీసం ఒక మానవ అక్రమ రవాణా నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, ఆన్‌లైన్ ప్రలోభాలు, లైంగిక దోపిడీ, సురక్షితంగా ఫిర్యాదు చేసే విధానాలు, సహాయం పొందే మార్గాలపై విద్యార్థులకు వివరించాలని సూచించింది. నిర్వహించిన కార్యక్రమాల వివరాలను సంబంధిత శాఖలకు సమర్పించాలని తెలిపింది.

బాలల రక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు

బాలలుగా అనుమానించే వ్యక్తులను రక్షించినప్పుడు జువైనైల్ జస్టిస్ చట్టం, పోక్సో చట్టంలోని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసింది. బాలలను పరిపాలనా సౌలభ్యం కోసం పెద్దల రక్షణ గృహాల్లో ఉంచరాదని, చట్టప్రకారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పరిధిలోకి తీసుకురావాలని పేర్కొంది.

బాలలకు వైద్యసాయం, కౌన్సెలింగ్, న్యాయసాయం అందించడంతోపాటు వారి గుర్తింపును గోప్యంగా ఉంచాలని సూచించింది. వారిని పదేపదే ప్రశ్నించడం, భయపెట్టే విధంగా విచారించడం చేయరాదని ఆదేశించింది.

సైబర్ నేరాలపై సమన్వయంతో చర్యలు

సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ ప్రకటనలు, ఉద్యోగ నియామక ఆఫర్ల ద్వారా జరిగే అక్రమ రవాణా, ప్రలోభాలు, దోపిడీ కేసుల్లో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు, సైబర్ క్రైమ్ పోలీసులు సమన్వయంతో పనిచేయాలని హైకోర్టు తెలిపింది. ఆన్‌లైన్ లైంగిక దోపిడీ, గ్రూమింగ్, బ్లాక్‌మెయిల్, వ్యక్తిగత చిత్రాల ప్రచారం, బాలలపై లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే సంబంధిత పోలీసు లేదా సైబర్ క్రైమ్ విభాగాలకు పంపాలని సూచించింది. పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు సొంతంగా సమాంతర విచారణలు నిర్వహించరాదని స్పష్టం చేసింది.

మేజిస్ట్రేట్లు చట్టబద్ధ విచారణ చేపట్టాలి

'పిటా' చట్టంలోని సెక్షన్ 17 కింద ఉత్తర్వులు జారీ చేసే ముందు చట్టప్రకారం అవసరమైన విచారణ నిర్వహించాలని మేజిస్ట్రేట్లకు హైకోర్టు సూచించింది. బాధితులు, అనుమానిత నిర్వాహకులు, నేరస్తులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల పాత్రలను విడివిడిగా పరిశీలించాలని పేర్కొంది. నిజమైన బాధితులను అనుమానిత దోపిడీదారులతో ఒకే రక్షణ గృహంలో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. కేవలం అనుమానం ఆధారంగా శిక్షాత్మక నిర్బంధం విధించరాదని, సంబంధిత వ్యక్తుల వాదనలు వినే చట్టబద్ధ ప్రక్రియను పాటించాలని ఆదేశించింది.

కలెక్టర్లు ఆరు నెలలకోసారి సమీక్ష

మహిళా, శిశు సంక్షేమం, కార్మిక, సాంఘిక సంక్షేమం, వైద్య, విద్యాశాఖలు, జిల్లా యంత్రాంగం సమన్వయం కోసం సంప్రదింపు అధికారులను నియమించాలని హైకోర్టు పేర్కొంది. బాధితులకు వైద్య, మానసిక సహాయం, పునరావాసం, తిరిగి సమాజంలో కలిసేందుకు అవసరమైన సేవలు అందించాలని సూచించింది. జిల్లా కలెక్టర్లు ప్రతి ఆరు నెలలకు కనీసం ఒకసారి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని ఆదేశించింది. ఆశ్రయ గృహాల లభ్యత, శిక్షణ అవసరాలు, అవగాహన కార్యక్రమాలు, బాధితులకు సేవలు అందడంలో ఎదురవుతున్న జాప్యాలను సమీక్షించాలని తెలిపింది.

మూడు నెలల్లో తొలి అమలు నివేదిక

హైకోర్టు ఉత్తర్వులు అందిన మూడు నెలల్లోగా ప్రాథమిక అమలు నివేదికను రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శికి సమర్పించాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించింది. ఆ తర్వాత ఏడాది పాటు ప్రతి ఆరు నెలలకు ఒకసారి పురోగతి నివేదికలు అందించాలని పేర్కొంది.ప్రత్యేక వసతి కేంద్రాల ఏర్పాటు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, బాధితులు--నిందితులను వేరు చేసే విధానం, నిరోధక చర్యలు, శాఖల మధ్య సమాచార మార్పిడి వివరాలను తొలి నివేదికలో పొందుపరచాలని సూచించింది. బాధితుల పేర్లు, గుర్తింపును వెల్లడించే వివరాలను నివేదికల్లో పేర్కొనరాదని స్పష్టం చేసింది.

బాధితుల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యం

మానవ అక్రమ రవాణా బాధితులను నిందితులతో కలిపి చూడకుండా, ప్రతి వ్యక్తి పరిస్థితిని విడివిడిగా పరిశీలించి రక్షణ కల్పించడమే ఈ మార్గదర్శకాల ప్రధాన ఉద్దేశం. పోలీసు, న్యాయ, విద్యా, సంక్షేమ శాఖల మధ్య సమన్వయంతో బాధితులకు భద్రత, న్యాయం, పునరావాసం అందేలా హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది.

రహదారులే ఆర్థికాభివృద్ధికి పునాది

-మొదటిపేజీ తరువాయి

పాల్గొన్నారు. మంచి రహదారులు దేశాల అభివృద్ధికి కీలకమని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ధనిక, అభివృద్ధి చెందిన దేశాలు గొప్ప రోడ్లను నిర్మించడం వల్లే ఆ స్థాయికి చేరుకోలేదని, గొప్ప రహదారులే దేశాలను సంపన్నంగా, అభివృద్ధి చెందినవిగా మారుస్తాయని వివరించారు. పారిశ్రామిక క్లస్టర్లను అనుసంధానించేలా బలమైన రోడ్ నెట్‌వర్క్ అభివృద్ధిపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. జాతీయ ప్రయోజనాలు, భద్రత, మౌలిక సదుపాయాలు, ప్రజల సంక్షేమం వంటి అంశాల్లో రాజకీయాలకు తావుండకూడదని సీఎం అభిప్రాయపడ్డారు. ఎన్నికల సమయంలో రాజకీయ పోరాటాలు ఉన్నప్పటికీ, మిగిలిన సమయంలో దేశాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. జాతీయ అభివృద్ధిలో తెలంగాణ తనవంతు పాత్ర పోషించేలా కృషి చేస్తానని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని కోరారు.

డిసెంబర్ 7 నుంచి ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు పారిశ్రామికాభివృద్ధికి ఈ సదస్సు కీలకంగా నిలుస్తుందని చెప్పారు. పరిశ్రమలకు అవసరమైన రవాణా, రహదారి అనుసంధాన సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

రోడ్డు ప్రమాదాలు కలచివేస్తున్నాయి: గడ్కరీ

భారత్ రోడ్ కనెక్టివిటీలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. మౌలిక వసతుల కల్పనలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. రహదారుల నాణ్యత మెరుగుపడితే దేశానికి భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. అదే సమయంలో దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏటా లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, వారిలో ఎక్కువ మంది యువత ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు రహదారుల రూపకల్పన దశ నుంచే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

డీపీఆర్‌లు (వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలు) నాణ్యతతో రూపొందడం లేదని గడ్కరీ అసంతృప్తి వ్యక్తం చేశారు. రహదారులపై ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి తొలగించాల్సిన బాధ్యత ఇంజినీర్లపై ఉందన్నారు. ఇకపై రోడ్లపై బ్లాక్ స్పాట్లు లేకుండా చూడాలని, ప్రతి ఇంజినీర్ రోడ్డు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

ఎన్‌హెచ్-65ను ఆరు వరుసలుగా విస్తరించాలి

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఎన్‌హెచ్-65ను ఆరు వరుసలుగా విస్తరించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ (ట్రిపుల్ ఆర్) ఉత్తర భాగం పనులకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రహదారి అనుసంధానాన్ని మరింత మెరుగుపరిచేందుకు కేంద్రం సహకరించాలని కోరారు.

ఈ నెల 22 వరకు సదస్సు

హెచ్ఐసీసీలో జరుగుతున్న ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు ఈ నెల 22 వరకు కొనసాగనుంది. దేశవ్యాప్తంగా రహదారులు, జాతీయ రహదారుల నిర్మాణ రంగానికి చెందిన నిపుణులు, ఇంజినీర్లు, అధికారులు సహా సుమారు 3,500 మంది ఇందులో పాల్గొంటున్నారు. రహదారుల నిర్మాణంలో ఆధునిక సాంకేతికత, నాణ్యత, భద్రత, భవిష్యత్తు అవసరాలకు అనుగుణమైన మౌలిక వసతులపై ఈ సదస్సులో చర్చలు జరగనున్నాయి.

సీఎం మాటల్లో వజన్ లేదు..
చేతల్లో విజన్ లేదు

-మొదటిపేజీ తరువాయి

ఇబ్బందులు పడుతున్న రైతులకు భరోసా కల్పించే ప్రకటనలు చేయలేదన్నారు. సిద్దిపేటలో నిలిచిపోయినట్లు తాము పేర్కొంటున్న రూ.1,070 కోట్ల విలువైన పెండింగ్ అభివృద్ధి పనుల గురించి సీఎం మాట్లాడలేదని విమర్శించారు.

ఇందిరమ్మ బీమాపై ప్రస్తావనేదీ?

సీఎం ప్రచారం చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం గురించి సభలో స్పష్టమైన వివరాలు వెల్లడించలేదని హరీశ్‌రావు ఆరోపించారు. పథకం అమలు, ప్రజలకు అందే ప్రయోజనాలపై సమగ్ర సమాచారం ఇవ్వకుండా ఇతర అంశాలపై విమర్శలు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు.

పార్టీ మార్పుపై వ్యాఖ్యలు హాస్యాస్పదం

తాను పార్టీ మారతానంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు ఖండించారు. పార్టీ మార్పు గురించి సీఎం మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గాంధీ దేశభక్తిని జిన్నా ప్రశ్నించినట్లుగా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ఘాటుగా స్పందించారు.

శ్రీకాంతాచారి తల్లికి కేసీఆర్ టికెట్ ఇచ్చారు

తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు గతంలో కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని హరీశ్‌రావు గుర్తుచేశారు. అయితే ఆమెను ఓడించింది కాంగ్రెస్ మంత్రివర్గంలోని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు. శ్రీకాంతాచారి కుటుంబం గురించి మాట్లాడే ముందు ఈ విషయాలను గుర్తు చేసుకోవాలని సూచించారు.

కేసీఆర్ పథకాలను నిలిపివేశారని ఆరోపణ

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బండ్ పెట్టిన కేసీఆర్ పథకాల జాబితా చాలా పెద్దదని పేర్కొన్నారు. క్యాన్సర్‌తో బాధపడిన ముత్యంరెడ్డిని కేసీఆర్ అమెరికాకు పంపించి చికిత్స అందించారని గుర్తుచేశారు. సిద్దిపేట సభలో సీఎం చేసిన విమర్శలకు సమాధానంగా హరీశ్‌రావు రైతుల సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు అంశాలను ప్రస్తావించారు. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య విమర్శలు మరింత తీవ్రం కావడంతో సిద్దిపేట కేంద్రంగా రాజకీయ వాతావరణం వేడెక్కింది.

మిగులు జలాలపై హక్కులు రావు

హైదరాబాద్, నవంబర్ 19: కృష్ణా నదిపై కొత్త ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టే విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) కీలక సూచనలు చేసింది. ముందస్తు అనుమతులు లేకుండా కొత్త ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టవద్దని స్పష్టం చేసింది. కృష్ణా జలాల వివాదాల పరిష్కారానికి సంబంధించిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 అవార్డు వెలువడే వరకు చట్టబద్ధమైన విధానాలను తప్పనిసరిగా పాటించాలని రెండు రాష్ట్రాలకు లేఖ రాసింది. కొత్త ప్రాజెక్టులను చేపట్టే ముందు వాటికి సంబంధించిన సాంకేతిక అంశాలను పరిశీలించాలని కేఆర్ఎంబీ సూచించింది. బోర్డు ముందస్తు అనుమతి పొందిన తర్వాతే అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తీసుకోవాలని స్పష్టం చేసింది. అనుమతులు లేకుండా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొంది.

తెలంగాణ వైఖరిపై బోర్డు వ్యాఖ్యలు

కేఆర్ఎంబీ పరిధిని సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాలు చేసిన విషయాన్ని బోర్డు తన లేఖలో ప్రస్తావించింది. బోర్డు పరిధినే ప్రశ్నిస్తూ, అదే సమయంలో వివాదాల పరిష్కారానికి బోర్డు జోక్యం కోరడం పరస్పర విరుద్ధమైన వైఖరని వ్యాఖ్యానించింది.

ఏకాభిప్రాయం లేకుండా నిర్ణయాలు కష్టం

బోర్డులో ఏకాభిప్రాయం ఏర్పడకుండా వివాదాస్పద అంశాలపై నిర్ణయాలు తీసుకోవడం కష్టమని కేఆర్ఎంబీ పేర్కొంది. బోర్డు తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంలో రాష్ట్రాలు విఫలమైతే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది.

మిగులు జలాలపై హక్కులు రావు

నదిలో మిగులు జలాలు ఉన్నాయనే అంచనా ఆధారంగా వాటిని వినియోగించుకునే హక్కులు రాష్ట్రాలకు సంక్రమించవని బోర్డు తేల్చిచెప్పింది. ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేయడం సంబంధిత ట్రిబ్యునల్ పరిధిలోని అంశమని స్పష్టం చేసింది. ట్రిబ్యునల్ నిర్ణయాలు, చట్టబద్ధ నిబంధనలకు అనుగుణంగానే నీటి వినియోగం జరగాలని సూచించింది. కృష్ణా జలాల పంపిణీ, కొత్త ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న వివాదాల నేపథ్యంలో కేఆర్ఎంబీ తాజా లేఖ ప్రాధాన్యం సంతరించుకుంది. బోర్డు సూచనలపై ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512